విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

గురువారం 05, సెప్టెంబరు - 2024 | 8 పేజీలు

రైతులందరూ పంట నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మండలంలోని రైతులందరూ పంట నమోదును ఖరీఫ్ సీజన్లో త్వరితగతిన చేసుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి పి ప్రసన్న ఒక ప్రకటనలో తెలిపారు ఇంతవరకు పంటవేసిన రైతులందరూ కూడా పంట నమోదుకు గ్రామాల్లోని గ్రామ వ్యవసాయ సహాయకులతో కలిసి పట్టాదారు పాస్ పుస్తకం ఆధార్ కార్డు, మొబైల్ నెంబర్లతో సమర్పించి సెప్టెంబర్ 15లోగా ఈ కేవైసీ కూడా పూర్తి చేయవలసి ఉంది. మరియు రైతు భరోసా కేంద్రాలలో ఎరువులకు కొరతలేదు రైతుకు కావలసిన

యూరియా డి ఏ పి వైట్ పొటాష్ అన్నలూరు శివపురం నంద్యాలం పేట ఆదిరెడ్డిపల్లి వనిపెంట గంజికుంట గ్రామాల రైతు భరోసా కేంద్ర రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయి రైతులం దరూ సద్వినియోగం చేసుకోవాల్సిం దిగా కోరారు.

మధ్యాహ్న భోజనంలో సరికొత్త మార్పులు

అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఉద్ఘాటన

విశాలాంధ్ర-రాయచోటి : పాఠశాల విద్యార్థులు ఇష్టపడి భోజనం చేసేలా డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకంలో (మధ్యాహ్న భోజన పథకం) మార్పులు చేశామని రుచికరమైన భోజనం పెట్టే విధంగా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. బుధవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకంపై జిల్లా విద్యాశాఖ అధికారులు, ఇస్కాన్ ప్రతినిధులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశాన్ని ప్రారంభిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి శివప్రకాశ్‌రెడ్డి, అన్నమయ్య జిల్లాలో ఇస్కాన్ ఇతర ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజన పథకంలో ప్రస్తుతమున్న ఆహార మెనూలో సోమవారం నుండి శనివారం వరకు ఉన్న వివిధ ఆహార పదార్థాల గురించి జిల్లా కలెక్టర్కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో పోషకాహార లోపాన్ని నివారించడానికి, బడికి వస్తున్న పిల్లల సంఖ్యను పెంచేందుకు, పిల్లల మధ్య సామాజిక బంధాలను మెరుగుపరిచేందుకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ పథకానికి

2

రైతుల భూములకు ఎలాంటి ధోకా లేదు..కడప జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్

విశాలాంధ్ర- సిద్ధవటం : సిద్ధవటం మండలం గుండ్ల మూల గ్రామంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కడప జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్ కాలుష్య నియంత్రణ పర్యావరణ ప్రజా అభిప్రాయ సేకరణకై మూలపల్లె గ్రామంలో గ్రామసభ ఏర్పాటు చేశారు. పెన్నా నది పరివాహ ప్రాంతాల్లో ఉన్న రైతులు కలెక్టర్ దృష్టికి ఇసుక తవ్వకాలు వల్ల పెన్నా నది ఆనుకొని ఉన్న భూములు కోతకు గురైపోతాయని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పెన్నా నది పరివాహ ప్రాంతాల్లో ఇసుక తవ్వకాలు వల్ల మీ భూములకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రాష్ట్ర ప్రభుత్వ నిబంధన ప్రకారం తవ్వకాలు జరుగుతాయని అక్టోబర్ నెలలో మరో మారు గ్రామసభ ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. ఆ ప్రాంత రైతులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా మా పంట పొలాల వద్ద ఇసుక తవ్వకాలు జరుగుతూ ఉన్నాయని దాని ప్రభావం వల్ల పొలాలు కోతకు గురైపోతున్నాయని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఇసుక గుత్తేదారులు గడిచిన రోజుల్లో ఇసుక తవ్వకాలు అడ్డగోలుగా జరిగాయని ఇకపై అలా జరగదని ప్రభుత్వ నిబంధన ప్రకారము రైతులకు భూములకు ఎలాంటి ఇబ్బంది లేకుండా తవ్వకాలు ఉంటాయని రైతులకు తెలియజేశారు. ప్రతి ఒక్కరు కూడా ప్రభుత్వ ఆదేశాలు పాటించాలని ఇసుక రీచ్ వల్ల గ్రామపంచాయతీ అభివృద్ధి చెందుతుందని రైతులకు ఎలాంటి డోకా ఉండదని తెలియజేశారు. గతంలో ఇసుక తవ్వకాలు అడ్డగోలుగా జరిగాయని ఇసుక కాంట్రాక్టర్లు నిబంధన ఉల్లగించి తవ్వకాలు జరిపారని ఇప్పుడు అలాంటివి

ఏమీ ఉండదని రైతులకు తెలియజేశారు. అయితే కొంతమంది ఇసుక రిచ్ పై అనుమతులు ఇవ్వొద్దు అంటూ వరుసగా గ్రామ సభలో ఫిర్యాదులు చేయడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నట్లు గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. గత ప్రభుత్వంలో ఇలాంటి గ్రామసభలు ఎలాంటివి జరపకుండా అడ్డగోలుగా నిబంధనలు వ్యతిరేకించి ఇసుక తరలిస్తే ఫిర్యాదులు ఎవరైనా చేశారంటూ పలువురు అభిప్రాయ వ్యక్తం చేశారు. కొత్త ప్రభుత్వం వచ్చాక ప్రజల అభిప్రాయం మేరకే రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుంటే కొంతమంది పని కట్టుకొని ఫిర్యాదులు చేయడంపై కొంతమంది అసహనం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ లోతోటి శివశంకర్ ను ఘనంగా పలు ప్రజా ప్రతినిధులు శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ శాఖ ఇంజనీర్ శ్రీనివాసరావు కడప ఆర్డీవో వెంకటపతి, మైన్స్ శాఖ డిడి రవి ప్రసాద్, రాయల్టీ ఇన్స్పెక్టర్ విమల, అసిస్టెంట్

2

బ్రహ్మ సాగర్‌లో అక్రమ చేపల వేట

స్పందించిన జిల్లా అధికారులు..జాలర్లకు ఫైన్‌లు

ప్రతి ఒక్కరికి లైసెన్స్ తప్పనిసరి

జిల్లా మత్సశాఖ డిప్యూటీ డైరెక్టర్ శాంత

విశాలాంధ్ర -బ్రహ్మంగారి మఠం : మండల కేంద్ర పరిధిలోనే ఉన్న బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ లో అక్రమంగా లైసెన్స్ లేని వారు పక్క జిల్లాలు ప్రకాశం నెల్లూరు, చెన్నూరు ఖాజీపేట లేదా ప్రాంతాల నుండి లైసెన్స్ లేని కొత్త వారు బ్రహ్మ సాగర్‌లో నిన్న చేపలు వేట కొన సాగడంతో విశాలాంధ్ర దినపత్రిక కథనాల మేరకు జిల్లా మత్స్యకార శాఖ డిప్యూటీ డైరెక్టర్ శాంత, జిల్లా మత్స్యకార శాఖ అధికారి కిరణ్ కుమార్ తో కలిసి బ్రహ్మ సాగర్‌ను చేసి చేపల వేట అక్రమాలను వేట సాగిస్తూ చాపలను తరలిస్తున్న వారిని మందలించి వారి దగ్గర ఉన్న చేపలతో పాటు రుసుం ఫీజు వేశారు. అనంతరం బ్రహ్మంగారిమఠం రిజర్వాయర్లలో లైసెన్స్ కలిగిన జాలర్లను సమావేశాన్ని ఏర్పాటు చేసి బ్రహ్మ సాగర్ చేపల వేటకు అనుమతిని ఉండాలని ప్రతి ఒక్కరికి లైసెన్స్ కలిగి ఉండాలని లైసెన్స్ కలిగిన వారే చేపల వేటకు వెళ్లాలని ప్రభుత్వం ప్రభుత్వ నిబంధనలను వ్యతిరేకించి బయట వ్యక్తుల ద్వారా చేపలను పట్టిన వారిపై వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇప్పటికీ బ్రహ్మంగారిమఠంలో లైసెన్స్ కలిగిన వారు రేఖలకుంట బ్రహ్మంగారిమఠం

2

ప్రాజెక్టుల మరమ్మత్తులు చేపట్టాలి

ప్రాణ ఆస్తి నష్టాల నుండి ప్రజలను కాపాడాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్

విశాలాంధ్ర - జమ్మలమడుగు : గత ప్రభుత్వ హాయంలో ఉమ్మడి కడప జిల్లాలోని అన్నమయ్య ప్రాజెక్టు తెగి భారీ స్థాయిలో ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరిగిన ఘటన మరువక ముందే రాష్ట్రంలో ఇలాంటి విపత్తుల సంభవించడం చాలా బాధాకరమని అందుకు కారణం పాలకు ప్రభుత్వం అధికార యంత్రాంగమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు స్థానిక జమ్మలమడుగు పట్టణంలోని రోడ్లు భవనాల అతిథి గృహంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య ప్రాజెక్టు ఘటన మరువక ముందే తుంగభద్ర గేట్లు కొట్టుకపోవడం,శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు రాకుండా ఫీజులు పోవడం లాంటివి చూస్తుంటే ప్రాజెక్టుల పై పాలక ప్రభుత్వం చిత్తశుద్ధి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చున్నారు. ప్రకాశం బ్యారేజీ గేట్లు బోట్లు ఢీకొట్టడం వలన గేటు డ్యామేజీ అయిన పరిస్థితి స్పష్టంగా కనబడతా ఉందన్నారు. నేటి ప్రాజెక్టుల మెయిడ్నెన్స్ ఏ విధంగా ఉందో ప్రజలు గమనిస్తూ ఉన్నారని ఆయన అన్నారు. శ్రీశైలం దిగువన పెద్ద గండిపడి ఎప్పుడైనా ప్రమాదం జరగవచ్చని నిపుణులు హెచ్చరించిన పాలక ప్రభుత్వాలు పట్టించుకోవ డంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు.విపత్తుల సంభవించి

2

దేవాదాయ శాఖ భూముల ఆక్రమిస్తే ఖబడ్దార్

జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి విశ్వనాథమ్

శాలాంధ్ర-గాలివీడు: అన్నమయ్య జిల్లాలోని దేవాదాయ భూములు ఆక్రమించిన వారిపై చర్యలు తప్పవని జిల్లా దేవాదాయ, ధర్మా దాయ శాఖ అధికారి విశ్వనాథమ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయం,గాలివీటమ్మ ఆలయాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 1663 ఆలయాలున్నాయి. వీటిలో 16 ఆలయాలు మాత్రమే రెండు లక్షలకు పైగా ఆదాయం వనరులు ఉన్నాయన్నారు.ఇందులో 80 ఆలయాలు ఈవోల ఆధీనంలో ఉన్నాయన్నారు. జిల్లావ్యాప్తంగా 9761 ఎకరాల దేవాదాయ భూములు కలవని వీటిలో 460 ఎకరాలు సర్వీసర్ల ఆధీనంలో ఉన్నాయని తెలిపారు. ఇంకా 5567 ఎకరాలు భూమిని గుర్తించాల్సి ఉందన్నారు. 1170 ఎకరాలు భూములు పరాధీనంలో కలవని 2542 ఎకరాలు భూములు సాగుకు లీజుకి ఇచ్చామన్నారు. జిల్లాలో 268 ఆలయాలకు ధూప దీప నైవేద్య పథకం అమలు జరుగుతున్నదని తెలిపారు.దేవాలయ భూములు దురాక్రమణ కాకుండా ప్రజాప్రతినిధులు, భక్తులు కూడా సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. ప్రధానంగా రెవెన్యూ శాఖను సమన్వయం చేసుకొని దేవాలయ భూములు గుర్తిస్తామన్నారు.జిల్లాలోని అర్హత కలిగిన ఆలయాలకు ధూప దీప నైవేద్య పథకం అమలకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈనెల 6న కోదండ రామాలయం రాజగోపురం ప్రారంభ కార్యక్రమానికి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రానున్నారని పేర్కొన్నారు.మంత్రులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఈవో కొండారెడ్డి, పూలుకుంట సర్పంచ్ పార్థ సారధిరెడ్డి, స్థానిక టిడిపి నాయకులు శ్రీకాంత్ రెడ్డి,గుణశేఖర్ రెడ్డి,కుమార్ రెడ్డి,చెన్నయ్య ,నాగేశ్వరరావు, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనంలో సరికొత్త మార్పులు

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన మెనూలో ఏవైనా మార్పులు చేస్తే బాగుంటుందా అని ఇస్కాన్ ప్రతినిధులు జిల్లాలోని వివిధ అధికా రులను ఉద్దేశించి అడిగారు. దీనికి సమాధానంగా వివిధ మండల విద్యా అధికారులు, పిల్లలు పొంగల్ ను ఇష్టపడటం లేదని దానికి బదులుగా బియ్యంతో చేసిన భోజనాన్ని ఇష్టపడుతున్నట్లుగా తెలిపారు. పథకం అమలులో ఎటువంటి ఇబ్బందులు ఉన్నాయని అడగగా జిల్లా విద్యాశాఖ అధికారి శివప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఇస్కాన్ ప్రతినిధులు వారు చేసిన భోజనాలను హాట్ బాక్స్ లలో పంపిస్తే బాగుంటుందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ సోమవారం నుండి శనివారం వరకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం మెనూలో పెట్టే వివిధ ఆహార పదార్థాలపై కూలంకుషంగా చర్చించారు. అన్నము, మిరియాల రసం, వేయించిన గుడ్డు, ఆకు కూర పప్పు, సాంబార్ అన్నం, కందిపప్పు చారు, వివిధ కూరగాయల పప్పు, టమాటా రసం, స్వీట్ పొంగల్, ఆహార పదార్థాలతో సోమవారం నుండి శనివారం వరకు నూతన మెనూను సిద్ధం చేశారు. ఈ నూతన మెనూ పై కొన్ని వారాల తర్వాత సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శివప్రకాశ్ రెడ్డి, మండల విద్యాధికారులు, ఇస్కాన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

రైతుల భూములకు ఎలాంటి ధోకా లేదు..

(మొదటి పేజీ తరువాయి)

జియాలజిస్ట్ శ్రీనివాసులు సిద్దవటం మండల తాసిల్దార్ మురాద్వావలీ మండల అభివృద్ధి అధికారి జవహర్ బాబు ఆర్డబ్ల్యుఎస్ ఏఈ మానస మండల విస్తరణ అధికారి పులి రాంసింగ్ అగ్రికల్చర్ ఏవో రమేష్ రెడ్డి మండల ఆర్ఐ అనురాధ, వీఆర్వో చలపతి పంచాయతీ సెక్రెటరీ రిహాన్ ఏపిఎం వెంకటేశ్వర్లు గ్రామ సర్పంచ్ ఆవుల వెంకట సుబ్బమ్మ మాజీ సర్పంచ్ రాజశేఖర్ యాదవ్ జడ్పిటిసి సభ్యులు శ్రీకాంత్ రెడ్డి చెంచయ్య నాయుడు మల్లు వెంకట సుబ్బారెడ్డి నాగ ముని రెడ్డి సుబ్బారెడ్డి రిటైర్డ్ ఫారెస్ట్ గార్డ్ గంగన్న రామ్మోహన్ నాయుడు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు ఎలాంటి అవాంఛనీయ సంఘటన చేయకుండా మండల ఎస్సై చిరంజీవి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

బ్రహ్మ సాగర్‌లో అక్రమ చేపల వేట

(మొదటి పేజీ తరువాయి)

వారికి 28 మందికి ఆన్ లైన్ ద్వారా లైసెన్స్ కు నమోదు చేసుకున్నారని ఆమె పేర్కొన్నారు. లైసెన్స్ లేకుండా చేపల వేట వెళితే ప్రభుత్వం నుండు వచ్చే ప్రమాద బీమా వర్తించదని లైసెన్స్ కలిగి ఉండి స్థానికులకు మాత్రమే చేపలు పట్టుకునే అనుమతి ఉంటుందని అటు కాదని ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపల వేటను కొనసాగిస్తే ప్రమాద వశాత్తు మృతి చెందిన వారికి భీమ వర్తించదని ఈ రిజర్వాయర్ బయట వ్యక్తులు అనుమతి ఉండదని నిబంధన పై వ్యతిరేకించిన వారిపై చర్యలు తీసుకుంటున్నామని ఆమె పేర్కొన్నారు. లైసెన్స్ కలిగి ఉన్న జాలర్లకు ప్రభుత్వం నుండి వచ్చే బీమా తో పాటు వారి మెటీరియల్ కూడా 610 రూపాయలు చొప్పున చెల్లిస్తే ప్రభుత్వం నుండి వచ్చే మెటీరియల్స్ వారికి వర్తిస్తాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార శాఖ అధికారులు బ్రహ్మ సాగర్ మత్స్య కార సంఘం సభ్యులు బోల శ్రీనివాసులు, రమణయ్య ఈశ్వరయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గోల్డెన్ వాలి విద్యాసంస్థల సిబ్బందిపై యాజమాన్యం క్రమశిక్షణ చర్యలు

విశాలాంధ్ర-మదనపల్లి : విద్యార్థుల పట్ల తప్పుగా ప్రవర్తించారని ఆరోపణలో ఉన్న వ్యాయామ ఉపాధ్యాయుడు (ఫిజికల్ డైరెక్టర్) వై తరుణ్ అనే ఉద్యోగిని పది రోజుల క్రితం విధుల నుండి తొలగించామని గోల్డెన్ వ్యాలీ విద్యాసంస్థల చైర్మన్ ఎన్.వి.రమణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.అదే విషయంలో సంస్థపై కుట్ర కోణంలో ఒక పథకం ప్రకారం విద్యార్థినులను అవాస్తవాలతో సంస్థ పై ఆరోపణలు చేసేలా ప్రేరేపించి మరియు విద్యార్థులను రెచ్చగొట్టి నల్ల దుస్తులతో గేటు బయట ధర్నా చేయమని వారి యొక్క కాంట్రాక్టు ఉద్యోగాలను కాపాడుకోవడం కొరకు విద్యా సంస్థ యొక్క గౌరవాన్ని దెబ్బ తీసే ప్రయత్నం చేయగా, అదే విద్యార్థుల ద్వారా నిజానిజాలు తెలుసుకుని నిరూపణ తర్వాత క్రమశిక్షణ చర్యల్లో భాగంగా కాంట్రాక్టు సిబ్బంది అయిన ఎం శ్రీలత మరియు ఎంఏ సతీష్ లను విధుల నుండి తొలగించామని ఇలాంటి క్రమశిక్షణా రహిత చర్యలు చేసే వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అటవీ ప్రాంతాన్ని, వన్యప్రాణులను సంరక్షించాలి

టూరిజం స్పాట్లను గుర్తించాలి.. జిల్లా కలెక్టర్ శివశంకర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : జిల్లాలోని అటవీ ప్రాంతాలను, వన్య ప్రాణులను సంరక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని ప్రజా వినతుల స్వీకరణ వేదిక కాలు నందు డిస్టిక్ ఫారెస్ట్ వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ కమిటీ మీటింగ్ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని అటవీ ప్రాంతాలను సంరక్షించాలని అలాగే వన్యప్రాణులను సంరక్షించాలని తెలిపారు. జిల్లాలోని అటవీ ప్రాంతాలలో టూరిజం స్పాట్లను గుర్తించి అభివృద్ధి చేయాలని తెలిపారు. ఆయా టూరిజం స్పాట్లలో పర్యాటకులు సందర్శించే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని చెప్పారు. రెవెన్యూ అధికారులు, అటవీ శాఖ అధికారులు సమావేశాలు ఏర్పాటు చేసి చర్చించాలన్నారు. ముఖ్యంగా అటవీ ప్రాంతంగా ఉన్న భూమిని రాళ్లు పాతి అటవీ శాఖ ప్రాంతంగా గుర్తుపెట్టుకోవాలని చెప్పారు. జిల్లాలో అటవీ శాఖకు సంబంధించి ఎన్ని చెక్పోస్టులు ఉన్నాయని తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. కడప నగరవనంలో మరింత అభివృద్ధి చేసేందుకు ఏమి అవసరమని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఎన్ఆర్ఈజీఎస్ కింద ఖర్చు చేసేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. నగరవనాలలో మొక్కలు నాటాలని నర్సరీలు ఏర్పాటు చేయాలని అందుకు అవసరమైన నీటి వసతిని కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. త్వరలో రానున్న ప్రపంచ పర్యాటక దినోత్సవానికి నగరవనాలలో మరింత అభివృద్ధి చేయాలని తెలిపారు. నగరవణాలలో ప్లే ఎక్విప్మెంట్లను ఏర్పాటు చేయాలని చెప్పారు. నగరవణాలలో తెలుగు తల్లి విగ్రహ ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని చెప్పారు. నగర వనాలకు ప్రజలు విరివిగా సందర్శించేందుకు అతి సుందరంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో గడిపేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి సందీప్ రెడ్డి, పులివెందుల, జమ్మలమడుగు ఆర్డీవోలు వెంకటేష్, శ్రీనివాసులు, డ్వామా పిడి విజయ్‌కుమార్, సాంఘిక సంక్షేమశాఖ డిడి సరస్వతి, డివిజనల్ ఫారెస్ట్ అధికారులు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు అధికారులు పాల్గొన్నారు.

కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ డెవలప్మెంట్‌కు కోడింగ్ చాలా అవసరం

విశాలాంధ్ర-మదనపల్లె: కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ డెవలప్మెంట్‌కు కోడింగ్ చాలా అవసరమని మిట్స్ పూర్వ విద్యార్థి, రిసోర్స్ పర్సన్‌గా జె. పాల్ జోసెఫ్ తెలిపారు. మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లో కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ విభాగం వారు గెస్ట్ లెక్చర్ ను కోడ్ క్రాకింగ్ టెక్నికల్ ఇంటర్వ్యూల కోసం నిపుణుల వ్యూహాలు"పై నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ డెవలప్మెంట్ కు కోడింగ్ చాలా అవసరం అన్నారు. అప్లికేషన్లు, వెబ్‌సైట్‌లు మరియు డేటాతో ఇంటరాక్ట్ అయ్యే, అల్గారిథమ్‌లను అమలు చేసే మరియు ఆటోమేటెడ్ టాస్క్‌లను నిర్వహించే ఇతర డిజిటల్ సాధనాలను రూపొందించడానికి కోడింగ్ ప్రోగ్రామర్ చాలా అవసరమని, ప్రతి ప్రోగ్రామర్ కు కోడింగ్ ఇంప్లిమెంటేషన్ చాలా అవసరమన్నారు. సమాచార సాంకేతికతకు వెన్నెముకగా పరిగణించబడుతున్న కోడింగ్ వెబ్ అభివృద్ధి, వివిధ సాంకేతిక పరిష్కారాలలో కీలక పాత్ర పోషిస్తుంది అని అన్నారు.ప్రతి కంపెనీ లోను ఐ టీ నిపుణులకు కావలసిన ముఖ్య స్కిల్ కోడింగ్ అని, విద్యార్థులు కోడింగ్ పై దృష్టి సాధించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ ఏం. శ్రీదేవి, గీత, వసుంధర తదితరులు పాల్గొన్నారు.

గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై విద్యార్థినులకు అవగాహన

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అంశాలను విద్యార్థినులకు తెలియజేస్తూ ఉండాలనీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్ పేర్కొన్నారు. బుధవారం లక్కిరెడ్డిపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం (బాలికలు) పాఠశాలలో 5 వ తరగతి విద్యార్థినిపై జరిగిన అత్యాచారం ఘటన అంశంపై స్థానిక గురుకుల పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్ ,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్పర్సన్ కం మండల న్యాయ సేవ సమితి జూనియర్ సివిల్ జడ్జి, షేక్ ఫైజున్నిసా లు విజిట్ చేసి న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వారు పిల్లలతో మాట్లాడి పిల్లలకు, ఉపాధ్యాయులకు ధైర్యం చెప్పడం జరిగిందన్నారు. గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ అంశాలను విద్యార్థినులకు తెలియజేస్తూ ఉండాలన్నారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. టోల్ ఫ్రీ నెంబర్లు అయిన 100, 1098, 15100 లపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి అన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే లక్కిరెడ్డిపల్లె మండల న్యాయ సేవా సమితినీ సంప్రదించవచ్చును అన్నారు.ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె సబ్ ఇన్స్పెక్టర్ రవీంద్రబాబు, రెవెన్యూ అధికారులు, ఇన్చార్జి ప్రిన్సిపల్, ఉపాధ్యాయునిలు, విద్యార్థినిలు పాల్గొన్నారు.



ప్రాజెక్టుల మరమ్మత్తులు చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

నప్పుడు మాత్రమే వాటి పర్యవేక్షణ అప్పటికప్పుడు పూర్తి చేసి చేతులు దులుపుకోవడం తప్పితే రాబోయే విపత్తుల నుండి ప్రజలను కాపాడే పరిస్థితి పాలకవర్గాలకు లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎద్దుల ఈశ్వర్ రెడ్డి ప్రాజెక్టు గండికోట,మైలవరం జలాశయం ప్రాజెక్టు కూడా మరమ్మతులు చేపట్టాల్సిన అవసరం ఉందని అనేకసార్లు అధికారులు దృష్టికి తీసుకుపోయిన వారి పట్టించుకునే పరిస్థితిలో లేరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పాలక ప్రభుత్వం మొద్దు నిద్ర మాని వెంటనే ప్రాజెక్టుల మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా జరిగినటువంటి ఆస్తి ప్రాణనష్టాల వారికి ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆయన పాలక ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గంగా సురేష్,జమ్మలమడుగు కార్యదర్శి ప్రసాదు, సిపిఐ నాయకులు లక్ష్మీనారాయణ, నాగేంద్ర,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అబ్దుల్ లతీఫ్ ఎంపిక

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక ఉర్దూ ఉన్నత పాఠశాలలో సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న అబ్దుల్‌లతీఫ్ ఎంపికయ్యారు. ప్రతి ఏటా మాజీ రాష్ట్రపతి , స్వాతంత్ర్య సమరయోధులు సర్వే పల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా.. సెప్టెం బర్ 05 తేదిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు కలెక్టర్, జిల్లా విద్యాధాకారులు ,ప్రజా ప్రతినిధులు చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందజేస్తారు. ఈ క్రమంలో కడప నగరంలో ఉపాధ్యాయ దినోత్స వం సందర్భంగా గురువారం ఏర్పాటు చేయనున్న సమావేశంలో లతీఫ్‌కు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందజేయనున్నారు. అంకితం భావంతో పని చేసే ఉపాధ్యాయుడికి అవార్డు రావడం పట్ల మండల విద్యాధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి సుధాకర్ రెడ్డి , ఉపాధ్యాయ బృందం, స్కూల్ కమిటీ సభ్యులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-లింగాల: లింగాల మండలం ఇప్పట్ల సమీపంలోని గురుకుల పాఠశాల విద్యార్థినీలకు బుధవారం పరిశుభ్రతపై మహిళ పోలీసులు విద్యార్థులకు అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా గుడ్ టచ్ మరియు బ్యాట్ టచ్ గురించి అలాగే అలాగే పర్సనల్ సేఫ్టీ అండ్ సైబర్ క్రైమ్స్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు.

ధరల నియంత్రణలో మాట నిలబెట్టుకోలేని మోడీ

రేపు కడప కలెక్టర్ ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలి :సిపిఐ

విశాలాంధ్ర-కడప రూరల్ : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయాలని సిపిఐ జాతీయ సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా సెప్టెంబర్ 6న కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ఆందోళన సంబంధించిన కరపత్రాలను బుధవారం కడప నగరంలోని బహుజన నగర్ ,రామరాజు పల్లె సిపిఐ నాయకుల సమక్షంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నగర సహాయ కార్యదర్శి కేసి.బాదుల్లా మాట్లాడుతూ రోజు,రోజుకు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య ప్రజలు బతకడానికి తీవ్ర కష్టాలు పడాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కూరగాయలు,గ్యాస్, డీజిల్ ,పెట్రోల్, ధరలు పెరుగుతున్న పాలక ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం చాలా బాధాకరమన్నారు. కేంద్రంలో అధికారం చేపట్టిన 100 రోజుల్లో ధరల భారాలు తగ్గిస్తామంటూ 2014 ఎన్నికలకు ముందు నరేంద్ర మోడీ ఇచ్చిన హామీలు 10 ఏళ్లు దాటినప్పటికీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు. ఇందుకు నిరసనగా సెప్టెంబర్ 6న కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు శంకర్ నాయక్, మునయ్య, లింగన్న, ఈశ్వరయ్య,హుస్సేన్ లు పాల్గొన్నారు.

మెజార్టీ వస్తే తిరుమలకు పాదయాత్ర..మొక్కు తీర్చుకున్న ముండ్ల శ్రీనివాసులు రెడ్డి

విశాలాంధ్ర - చెన్నూరు : మండలంలోని గుర్రంపాడు పంచాయతీ పుట్టినప్పటి నుండి 2019 ఎలక్షన్ల వరకు ఆ గ్రామ సీనియర్ నాయకుడు ఏ పార్టీ వైపు ఉంటే ఆ పార్టీకి అధిక మెజార్టీ వస్తూ ఉండేదని, 2024 ఎన్నికలలో సీనియర్ నాయకుడు మిగిలిన 20 మంది పైగా నాయకులంతా వైయస్సార్ కాంగ్రెస్ వైపు ఉంటే, యువ నేత ముండ్ల శ్రీనివాస్ రెడ్డి మాత్రం తెలుగుదేశం పార్టీ వైపు ఉండి ఆ పార్టీ కి దాదాపుగా 60 ఓట్లు మెజార్టీ ఓట్లు తెప్పించడం జరిగిందని ఆ గ్రామ యువనేత, తెలుగు యువత అధికార ప్రతినిధి ముండ్ల శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం తొలి గడప దేవుని కడపలో ఆ దేవదేవునికి కొబ్బరికాయ కొట్టి తన కాలినడకన తిరుమలకు బయలుదేరారు. గుర్రంపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీకి మెజార్టీ వచ్చి కమలాపురం ఎమ్మెల్యేగా పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి గెలిస్తే కాలినడకన తిరుమలకు వస్తానని మొక్కుకోవడం జరిగిందని తెలిపారు. ఏది ఏమైనప్పటికీ గుర్రంపాడు పంచాయతీ చరిత్ర తిరగరాయడం జరిగిందనీ తెలిపారు.

మట్టి విగ్రహాలను పూజించండి -పర్యావరణాన్ని కాపాడండి

విశాలాంధ్ర-రాయచోటి : వినాయక పండుగ సందర్భంగా మట్టి వినాయకవిగ్రహాలను పూజించండి పర్యావరణాన్ని కాపాడండి అని రాయచోటి పట్టణం మానవతా శాఖ చైర్మన్ బిజెపి సీనియర్ నాయకుడు పిలుపునిచ్చారు.

రాయచోటి పట్టణం బాలికలు ఉన్నత పాఠశాల చెక్‌పోస్ట్ సమీపంలోని శివాలయం వద్ద శుక్రవారం మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా ప్రజలకు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రాయచోటి ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ కూడా మట్టి విగ్రహాలను పూజించి స్వామి వారి కృపా కటాక్షాలు పొందాలన్నారు. ప్రతి ఏడాది కూడా ప్రజలకు మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను తగ్గించి మట్టితో చేసిన విగ్రహాలను ఏర్పాటు చేసి పర్యావరణాన్ని పరిరక్షించాలని వారు కోరారు.

గర్భవతులకు పౌష్టికహారం తప్పనిసరి తీసుకోవాలి

విశాలాంధ్ర - సుండుపల్లి : గర్భవతులకు పౌష్టికాహారం తప్పనిసరి అని వీరనారాయణ పేర్కొన్నారు,బుధవారం రాయవరం ఆరోగ్య కేంద్రంలో పరిధిలోని గుండ్లపల్లి అంగన్వాడీ కేంద్రంలో పౌష్టిహర మాసోచ్చావాలలో భాగంగా. ఎన్. వీరనారాయణ ఎంపీహెచ్ ఓ మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు పాలు గుడ్లు ఆకుకూరలు తప్పక తీసుకోవాలని. మరియు అంగన్వాడీ కేంద్రం నుండి ఇచ్చే ఆహార పదార్థాలను తీసుకోవాలని చెప్పారు. మంచి పౌష్టికహారం తీసుకోవడం వలన తల్లి బిడ్డ ఆరోగ్యాంగా ఉంటారని. మరియు కాన్పు సమయంలో రక్త హీనత నివారించవచ్చున్నారు.సూపర్ వైసర్ ఎల్లమ్మ మాటాడుతూ గర్భవతిగా 3 వారాలలో నమోదు చేసుకోవాలని. ఈ కార్యక్రమంలో నగరత్నమ్మ, అంగన్వాడీలు సుజాత, రేణుక,ఆశాలు మల్లేశ్వరి శ్రీదేవి పాల్గొన్నారు.

మొక్కుబడిగా ఒంటిమిట్ట మండల సమావేశం

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షురాలు అక్కి లక్ష్మీదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో సభ్యులు ప్రజా సమస్యలపై ఎలాంటి సమస్యలు లేవనెత్తలేదు. అధికారులు శాఖల వారీగా రివ్యూ నిర్వహించారు. సమావేశం మధ్యలోనే పలువురు సభ్యులు లేచి వెళ్లిపోవడంతో ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. ఉపాధి హామి ఏపిఓ శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధి పథకం ద్వారా గోశాలను నిర్మించుకోవచ్చున్నారు. ఆర్డబ్ల్యూసీ తులసి మాట్లాడుతూ జర్నలిస్ట్ కాలనీలో వారం రోజుల్లో పైప్ లైన్ పనులు చేపడతామన్నారు. డాక్టర్ హేమ శ్వేత మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో తాగునీరు కలుషితమై జబ్బులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని కాచి చల్లార్చిన నీళ్లు తాగాలన్నారు. వ్యవసాయ శాఖ ఏవో కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో ఈ నెల 10వ తేదీ లోపు పంటల బీమా నమోదు చేయించుకోవాలన్నారు. విద్యుత్ శాఖ ఏఈ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ చేనేత కార్మికులకు 100 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామన్నారు. ఎస్సీ ఎస్టీ కాలనీ లో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామన్నారు. సోలార్ విద్యుత్ కనెక్షన్ కోసం కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రెడ్డయ్య, తాసిల్దార్ రమణమ్మ, ఈఓఆర్‌డి రంగనాయకులు, పశువైద్యాధికారి ఉమా, వెలుగు ఏపీ నాగార్జున నాయుడు, హౌసింగ్ ఏఈ చిన్నయ్య, నారాయణరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.

ప్రవేట్ హాస్పిటల్ రిజిస్ట్రేషన్ పత్రాలు పరిశీలన

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు పట్టణంలోని అన్ని ప్రైవేట్ హాస్పిటల్ రిజిస్ట్రేషన్ పత్రాలను పరిశీలించడం జరుగుతుందని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్. పి.శాంతి కళ పేర్కొన్నారు. బుధవారం జమ్మల మడుగు పట్టణంలోని సాయి నర్సింగ్ హోమ్ హాస్పిటల్ ను సందర్శించి సర్టిఫికెట్లను పరిశీలించి వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పి. శాంతి కళ మాట్లాడుతూ ప్రవేట్ హాస్పిటల్ యాజమాన్యాలు తప్పక రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్.విజయలక్ష్మి, డాక్టర్. హరినాథ్ , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వార్డు వెల్ఫేర్ డెవలప్మెంట్ సెక్రటరీల యూనియన్ ఏర్పాటు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప మున్సిపల్ కార్పొరేషన్ లోని రిజిస్టర్ నెంబర్ 152/ 2024 గల వార్డ్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సెక్రటరీల యొక్క యూనియన్ ఏర్పాటు చేశామన్నారు. ప్రెసిడెంట్ పేరయ్య వైస్ ప్రెసిడెంట్ శివ జనరల్ సెక్రెటరీ సాగర్ వైస్ జనరల్ సెక్రెటరీ నవీన్‌లను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ ఎన్నిక సమావేశం కడప మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న ప్రెస్ క్లబ్‌లో జరిగింది.ఈ సమావేశంలో ప్రెసిడెంట్ పేరయ్య మాట్లాడుతూ వార్డు వెల్ఫేర్ డెవలప్మెంట్ సెక్రటరీల పని విధానాలు, బిఎల్‌వోల పాత బకాయి మంజూరు కొరకు అభ్యర్థన,అదనపు బాధ్యతలు,సర్వీస్ రూల్స్, వెల్ఫేర్ సెక్రెటరీలకు అదనంగా కేటాయించబడిన పనులు (ఇన్చార్జి విధులు), టాక్స్ కలెక్షన్స్ ముఖ్యంగా పెన్షన్లు తెల్లవారుజామునే పంపిణీ చేయాలనే విషయాల పైన సమావేశంలో చర్చించుకున్నామని తెలిపారు.

నేత్రదానం చేసిన వారు మహానుభావులే: ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: నేత్ర దానం చేసిన వారందరూ మహానుబావులేనని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. పులివెందులలోని ఎంపీడీఓ సభా భవనంలో 39 వ నేత్రదాన పక్షోత్సవాలలో భాగంగా బుధవారం స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం ఆధ్వర్యంలో రామతులశమ్మ నర్సింగ్ హోమ్ డాక్టర్ రవీంద్ర రెడ్డి తల్లి రామతులశమ్మ జ్ఞాపకార్థం నిర్వహించిన నేత్ర దాత కుటుంబ సభ్యులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు పంపిణీ కార్యక్రమాన్ని, మునిసిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ అధికారిణి డాక్టర్ సునీత, నేత్ర సేకరణ కేంద్రం మెడికల్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్ ఛార్జ్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్వోత్తం రెడ్డి, ఎంపీడీఓ కార్యాలయంలో సురేంద్ర నాథ్, రొటేరియన్ నాగేశ్వర్ రెడ్డి,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా రామగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ కుటుంబంలోని మరణించిన వ్యక్తి కుటుంబ సభ్యులు పుట్టెడు దుఃఖంలోనూ మరో ఇద్దరికి వెలుగు ఇవ్వాలన్నారు.కృతజ్ఞతలు తెలిపారు. నేత్రదానం చేసేవారు 99 665 09364 లేదా 70932 04537లకు సంప్రదించాలన్నారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు సేవాసమితి ప్రధాన కార్యదర్శి హేమలత, సభ్యులు సూర్య డిజిటల్స్ విజయ, రాఘవేంద్ర రెడ్డి,నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు తిథి భోజనం..పసందం

విశాలాంధ్ర -వల్లూరు : స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు మధ్యాహ్నం తిథి భోజనం ఏర్పాటు చేశామని పాఠశాల ప్రత్యేక అధికారి నసీం మనీషా తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న బి.స్పందన పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థిని తల్లిదండ్రులు సాయి గీత, సతీష్ కుమార్, పాఠశాల విద్యార్థినిలకు అందరికీ మధ్యాహ్నం తిథి భోజనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. పాఠశాలలో పుట్టినరోజు జరుపుకుంటున్న స్పందనకు విద్యార్థినిలు అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని సీపీఐ ఆందోళన

విశాలాంధ్ర -మైలవరం : నిత్యావసర ధరలు వెంటనే తగ్గించాలని సీపీఐ మండల సమితి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. బుధవారం ఉదయం మండల కేంద్రమైన మైలవరంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ రూపేష్‌కు వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా సిపిఐ మండల సహాయ కార్యదర్శి వెంకటరమణ, ముని రెడ్డి మాట్లాడుతూదేశ వ్యాప్తంగా నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేయాలన్న జాతీయ పార్టీ సమితి పిలుపుమేరకు నిరసన కార్యక్రమం నిర్వహించామన్నారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మధు,శీను, రంగ నాయకులు, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గురువులేనిదే సమాజం లేదు....ఆదర్శప్రాయుడు డా సర్వేపల్లె రాధాకృష్ణన్

వైసిపి అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి : గురువులేనిదే సమాజం లేదని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గురువు దైవంతో సమానమని, తల్లిదండ్రులు జన్మను ఇస్తే గురువు అక్షర జ్ఞానం ప్రసాదించి జీవితంలో వెలుగులు నింపుతారన్నారు. డా సర్వేపల్లె రాధాకృష్ణన్ స్వశక్తితో అసాధారణ ప్రజ్ఞా పాఠవాలతో భారత దేశపు తొలి ఉప రాష్ట్రపతిగా, రెండవ రాష్ట్రపతిగా పనిచేసి ఆ పదవులకే వన్నెతెచ్చారన్నారు. విద్యార్థుల ఉన్నతికి అడుగడుగునా స్ఫూర్తిని నింపుతున్న ఉపా ధ్యాయ లోకానికి ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్ఐని కలిసిన కిశోర్

విశాలాంధ్ర-తొండూరు: తొండూరు నూతనంగా ఎస్సైగా బాధ్యతలు తీసుకున్న పెద్ద ఓబన్నను బుధవారం స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ మర్యాదపూర్వకంగా కలిసి దుశ్యాలువతో సత్కరించారు. ఏవైనా తమ సమస్యలు ఉంటే తమదృష్టికి వస్తే వీలైనంత వరకు పరిష్కరించేందుకుకృషి చేస్తానని ఎస్ఐ హామీనిచ్చినట్లు తెలిపారు.

బెంగుళూరు నూతన బ్రాడ్ గేజ్ రైలు మార్గ నిర్మాణానికి మ్యాచింగ్ గ్రాంట్ నిధులు విడుదల చేయండి:. డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: కడప - రాయచోటి - మదన పల్లి నూతన బ్రాడ్ గేజ్ రైలు మార్గ నిర్మాణానికి వెంటనే మ్యాచింగ్ గ్రాంట్ నిధులు విడుదల చేసి పనులు పునః ప్రారంభించాలని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఎన్ తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాయలసీమ రైతుల,వినియోగదారుల,అన్నివర్గాలప్రజల సమగ్రాభివృద్ధి కోసం 2008 - 09 రైల్వే బడ్జెట్ లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం కడప - రాయచోటి - మదన పల్లి - బెంగుళూరు నూతన బ్రాడ్ గేజ్ రైలు మార్గాన్ని మంజూరు చేసిందన్నారు. చంద్ర బాబు ప్రభుత్వం వెంటనే మ్యాచింగ్ గ్రాంట్ నిధులు విడుదల చేసి పనులు పునః ప్రారంభించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది అని తులసి రెడ్డి అన్నారు. పనులు త్వరగా పునః ప్రారంభం కాకపోతే ఎపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి నేతృత్వంలో వామ పక్ష పార్టీలను,ప్రజా సంఘాల ను కలుపు కొని కాంగ్రెస్ పార్టీ పెద్ద యెత్తున ఉద్యమిస్తుందని తులసి రెడ్డి హెచ్చరించారు.

డ్రగ్స్ నిషేధంపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లె మండలం ఇడుపులపాయ ట్రిబుల్ఐటీ కళాశాలో బుధవారం డ్రగ్స్ నిషేదంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ నైన్ అధికారి బొజ్జ అనిల్ కుమార్ రెడ్డి డ్రగ్స్ వాడితే భవిషత్తు నాశనం అవుతుందని వివరించారు. విద్యార్థి దశలో తప్పు చేస్తే దాన్ని పరిణామం తల్లిదండ్రులుపై పడుతుందని ఆయన తెలిపారు. అలాగే ఆయన తో పాటు డైరెక్టర్ కుమారస్వామి, పరిపాలన అధికారి డాక్టర్ పెనుగొండ రవి కుమార్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులకు డ్రగ్స్ వాడకం పై వారి జీవితాల్లో ఎంత నష్టం వాటిల్లుతుందో అలాగే జీవనశైలి ఎలా దెబ్బతింది అనే దాని పై వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ మధుసూదన రెడ్డి, ఆర్కే వ్యాలీ అధికారులు పాల్గొన్నారు.

ఫాస్టర్ రవి గుడ్‌బై..అంతర్మథనంలో వైసీపీ శ్రేణులు

విశాలాంధ్ర-వేంపల్లి: వైసీపీకి ఫాదర్ రవి గుడ్‌బై చెప్పారు. పార్టీలో కొంత మంది ద్వితీయ శ్రేణి తీరు నచ్చక పోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గ పరిధిలోని గట్టిపట్టు, బలం, బంధుగణం, అనుచరగణం ఉన్న రవి వైసీపీని వీడి మరో పార్టీలో చేరుతుండటం చర్చనీయాంశమైంది. వైఎస్ కుటుంబ సభ్యులకు చాలా కాలంగా వీరవిధేయుడిగా ఉంటూ వచ్చిన ఫాస్టర్ రవి వైసీపీకి గుడ్‌బై చెప్పడంతో ఆ పార్టీలోని నాయకులు, కార్యకర్తలు నిరుత్సాహానికి గురయ్యారు.ఏ పార్టీలో చేరుతానన్న విషయాన్ని త్వరలో వెల్లడిస్తానని ఫాస్టర్ రవి ఈ సందర్భంగా తెలిపారు.

గురువే ఆదర్శం :మల్లికార్జునరెడ్డి

విశాలాంధ్ర-కడప కలక్టరేట్ : విద్యాబుద్ధులతో మనుషులు అభివృద్ధి చెందాలంటే ముందు వరుసలో గురువులే ఉంటారని వారికి అంత ప్రాధాన్యత సమాజం ఇస్తుందని మూల మల్లికార్జునరెడ్డి వెల్లడించారు. గురుపూజోత్సవం సందర్భంగా బుధవారం తన గురువులైన బత్తెన మల్లారెడ్డి, ఆయన సతీమణి మల్లమ్మ దంపతులను పాదాభివందనం చేసి ఘనంగా సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమంలో అధికార భాషా సభ్యులు డా.తవ్వా వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

ఉర్దూ డిఐ పోస్టులో భర్తీకి చర్యలు తీసుకోవాలి

ఆర్‌జెడికి ఎస్.టి.యు వినతి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాయలసీమ జోన్-4 లోని కడప, కర్నూలు, చిత్తూరు మరియు అనంతపురం జిల్లాలో ఉర్దూ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ ఉర్దూ రేంజ్ పోస్ట్ భర్తీ చేయాలని ఆర్జెడి కార్యాలయంలో యస్.టీ. యు కడప జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇలియాస్ భాష, సంగమేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాల గంగిరెడ్డి ఆర్జెడిని కార్యాలయంలో కలిసి సమస్యను వివరించి అనంతరం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్.టి.యు నాయకులు మాట్లాడుతూ ఉర్దూ డిఐ పోస్టులు గత కొన్ని సంవత్సరాలుగా భర్తీ కాక ఉర్దూ పాఠశాలలో మరియు ఉర్దూ విద్యార్థులు అకడమిక్ పరంగా ఎటువంటి పర్యవేక్షణ లేనందున ఆ పాఠశాలలో స్తితిగతులపై తగు నిర్ణయాలు సకాలంలో ఉన్నతాధికారుల దృష్టికి మరియు ప్రభుత్వ దృష్టికి చేరక పోవడం వలన ఉర్దూ సెక్టార్ పాఠశాలలు విద్యార్థులు తీవ్ర నష్టానికి గురవుతున్నారని నిర్వహణపరమైన, పాలనాపరమైన, సమస్యలు అధిగమించడానికి అర్హులైన వారితో వెంటనే నాలుగు జిల్లాల్లో ఉర్దూ డి.ఐ పోస్టులను భర్తీకి తగు చర్యలు తీసుకోవాలని కోరగా ఆర్ జె డి వెంటనే స్పందిస్తూ తగు చర్యలకు ఆర్జేడి కార్యాలయ నిర్వహణ అధికారిని ఆదేశించారు.

పచ్చధనాన్ని పెంపొందిస్తాం :ఎంపీడీవో వెంగముని రెడ్డి

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని స్థానిక అంబేద్కర్ గురుకుల పాఠశాలలోవన మహోత్సవ కార్యక్రమాల్లో పాఠశాల మైదానంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని మండల అభివృద్ధి అధికారి వెంగముని రెడ్డి ఆ పాఠశాల ప్రిన్సిపాల్, పద్మనాభ మూర్తి ఉపాధి ఏపీవోహరి కృష్ణతో కలిసి చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, బసిరెడ్డి, శ్రీనివాసులు పాఠశాల సిబ్బంది ఉపాధి ఈసీ జగన్మోహన్ రెడ్డి వారి సిబ్బంది,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

చవితి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి : ఎస్ఐ చంద్రశేఖర్

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని గ్రామాల వారీగా ప్రజలలో వినాయక చవితి పండుగను ప్రశాంత జరుపుకోవాలని బ్రహ్మంగారి మఠం ఎస్సై చంద్రశేఖర్ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. విగ్రహాలను ఏర్పాటు చేసే వారు కమిటీలను ఏర్పాటు చేసుకొని పోలీసుల యొక్క అనుమతిని పొందాలని నిబంధనలను పాటించకపోయినా పోలీసులు అనుమతిని వ్యతిరేకించిన వారిపై చర్యలు ఉంటాయన్నారు. పోలీసులు యొక్క అనుమతిలో తీసుకొని నిమజ్జనానికి తరలించే తేదీని కూడా అప్లికేషన్ లో తేదీని నమోదు చేయాలన్నారు. బ్రహ్మ సాగర్ కు నిమజ్జనానికి తరలించేప్పుడు ఆ సమయంలో లోపలనే తరలించాలని ట్రాఫిక్ సమస్యలు లేకుండా వారికి సూచించారు అదేవిధంగా నిబంధన పై పలు సూచనలను కమిటీ సభ్యులకు తెలియజేశారు.

వరద సహాయక చర్యల్లో రైల్వేకోడూరు గ్రామపంచాయతీ సిబ్బంది

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాలలో రైల్వేకోడూరు గ్రామపంచాయితీ సిబ్బంది శానిటరీ ఇన్స్పెక్టర్ నౌషాద్, ఫిట్టర్లు మురళిమోహన్, రాజు, కిషోర్, ఎలక్ట్రీషియన్లు శివా రెడ్డి, బాలయ్య, స్వీపర్లు చెన్నయ్య, కళ్యాణ్ యువరాజు, రాజేష్ తదితరులు యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యల్లో పాల్గొని విదులు నిర్వహిస్తున్నారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ అదేశాల మేరకు జిల్లా పంచాయితీ అధికారిణి ధనలక్ష్మి అద్వర్యంలో విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాలకు వెళ్లారని మేజర్ గ్రామపంచాయితీ సెక్రటరీ వివి ప్రసాద్ రావు తెలిపారు.పంచాయితీ నుండి విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాలకు వెళ్లిన సిబ్బందికి శానిటరీ ఇన్స్పెక్టర్ నౌషాద్ టీం లీడర్ గా వ్యవహరిస్తున్నారన్నారు.పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి రాత్రి పగలు శ్రమిస్తున్నారన్నారు.వరద ప్రభావం సాధారణ స్థితికి వచ్చే వరకు సిబ్బంది విదులు నిర్వహించి అనంతరం స్థానిక అదికారుల అదేశాల మేరకు తిరిగి కోడూరు కు వస్తారన్నారు.

ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలి

విశాలాంధ్ర-పులివెందుల: ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని ఎంపీడీవో కృష్ణమూర్తి పేర్కొన్నారు. సింహాద్రిపురం పంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ కాల నీలో బుధవారం సూపర్ వైజర్ వసంత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార మాసోత్సవాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పౌష్టికాహార లోపంతో అనేక సమస్యలు ఎదురవుతాయన్నారు. తాజా కూరగాయలు, చిరుధాన్యాల వంటకాలు తీసుకోవడం వల్ల మనిషి ఆరోగ్యం పదిలంగా ఉంటుందని తెలిపారు. సగటు మనిసి ఆరోగ్యానికి తీసుకోవాల్సిన జాగ్రత్త లను వసంత వివరించారు.

ఖాళీగా ఉన్న పోస్టులను వీఆర్‌ఏలతో భర్తీ చేయాలి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ కార్యాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వీఆర్‌ఏలతో భర్తీ చేయాలని ఏపీ వీఆర్‌ఏ వెల్ఫేర్ అండ్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్మద్ది ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఆయన ఎర్రగుంట్లలో జిల్లా అధ్యక్షులు పుల్లయ్య, కార్యవర్గ సభ్యులు మణికుమార్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. కార్యాలయాల్లో ఖాళీగా ఉన్న అటెండర్, వాచ్‌మెన్, రికార్డు అసిస్టెంట్ పోస్టులను అర్హత గల వీఆర్‌ఏలతో భర్తీ చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా వందల సంఖ్యలో పోస్టులు ఖాళీగా ఉన్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు. కొంతమంది తాహసీల్దార్‌లు నిబంధనలకు విరుద్ధంగా రాత్రిపగలు తేడా లేకుండా వీఆర్‌ఏలతో పనులు చేయిస్తున్నారని ఆరోపించారు. ఈ విధానానికి స్వస్తి పలకాలని సూచించారు. వెంటనే పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోని పక్షంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

గ్రీన్ గురుకులంగా మార్చుకుందాం

విశాలాంధ్ర-రామాపురం: క్లీన్ గ్రీన్ గురుకులంగా మార్చుకుందామని ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి అన్నాడు. స్థానిక అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఆవరణంలో వనమహోత్సవంలో భాగంగా బుధవారం 100 మామిడి. ఉసిరి. సపోటా. నేరేడు. కానీయా లాంటి పండ్ల రకాలు. వేప. చింత. కానిగా వాటితో పాటు పూల రకాల మొక్కలు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వరప్రసాద్ తో కలిసి ఆయన మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడంతోపాటు వాటిసంరక్షణ ముఖ్యమని ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మురళీధర్ రాజు. ఉపాధ్యాయులు బోధన సిబ్బంది పాల్గొన్నారు.

యూనివర్సిటీ పరీక్ష ఫలితాలలో శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల ఎంబీఏ విద్యార్థుల విజయకేతనం

విశాలాంధ్ర-రాయచోటి :అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల మొదటి సంవత్సరం రెండవ సెమిస్టర్ మేనేజ్మెంట్ (ఎంబీఏ) విద్యార్థినీ విద్యార్థులు, యూనివర్సిటీ విడుదల చేసిన ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపరిచి యూనివర్సిటీ స్థాయిలో అత్యధిక ఉత్తీర్ణత సాధించారని శ్రీసాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎం.సీ. శ్రీవర్షిత 82.75 శాతంతో మొదటి ర్యాంకు, ఎస్.సుహాన 81శాతంతో రెండవ ర్యాంకు, ఎస్. ఆస్మా, వి.భార్గవి, పఠాన్ ముబారక్ 80.62 శాతంతో మూడవ ర్యాంకు సాధించి యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచారని తెలియజేశారు. ప్రతిభ కన పరిచిన విద్యార్థినీ విద్యార్థులను ఫలితాల సాధనలో భాగమైన అధ్యాపకులను అభినందిస్తూ, ప్రతి ఒక్కరికి ఉద్యోగ ఉపాధి భరోసా కల్పించడానికి మౌలిక వసతులు కల్పిస్తున్నామని వివరించారు. వీరిని ఆదర్శంగా తీసుకుని మిగిలిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని అంకితభావంతో కృషి చేయాలని, క్రమశిక్షణతో ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ, ఎంబీఏ విభాగా ధిపతి కొత్తపల్లి ఇంతియాజ్ వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు అభినందించారు.

శ్రీ సద్గురు దర్గా స్వామీజీ సమాధి దర్శించుకున్న అడిషనల్ ఎస్పీ

విశాలాంధ్ర-రామాపురం :అన్నమయ్య జిల్లా నూతన అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గా బాధ్యతలు చేపట్టడానికి వస్తూ రామాపురం మండల పరిధిలోని నీలకంఠ రావు పేట దర్గా స్వామి సమాధిని బుధవారం సందర్శించి పూజలు చేశారు. అనంతరం ఆశ్రమ కార్యనిర్వాహకులు తీర్థప్రసాదాలు అందజేశారుఈ కార్యక్రమంలో రామాపురం ఎస్ఐ వెంకట సుధాకర్ రెడ్డి కార్యనిర్వాహకులు సత్యమయ్య. శంకర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

అట్లూరు పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పి హర్షవర్ధన్ రాజు

విశాలాంధ్ర-అట్లూరు : అట్లూరు పోలీస్ స్టేషన్ లను బుధవారం జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లలోని రికార్డులను పరిశీలించారు. ఎస్.ఐ లు స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదు దారుల నుండి పిటిషన్ తీసుకుని నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోవాలని ఆదేశించారు. ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో నిర్దిష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. కొత్తగా స్టేషన్లలో బాధ్యతలు చేపట్టిన ఎస్.ఐ లు ఫిర్యాదు దారుల పిటిషన్లను రిజిస్టర్‌లో పరిశీలించి ఎలా పరిష్కరిం చాలో చూడాలని ఆదేశించారు. పిటిషనర్ కు అనుకూలంగా జరిగిందా..లేదా అనే విషయాన్ని పరిశీలించాలన్నారు. పరిష్కారం అయ్యాయో..లేదో అనే విషయాన్ని తెలుసు కోవాలన్నారు. పాత నేరస్థులు, సస్పెక్ట్‌లతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి జీవన విధానం, డబ్బు ఎలా సంపాదిస్తున్నారో అడిగి తెలుసుకోవాలన్నారు. నేరాల్లో పాల్గొంటున్నారా లేదా అనే సమాచారాన్ని వారితో మాట్లాడి తెలుసుకోవాలని ఆదేశించారు. వారి కార్యకలా పాలపై నిఘా ఉంచాలన్నారు. ఎస్.హెచ్.ఓ లు జిల్లా పోలీస్ శాఖ రూపొందించిన చెక్ లిస్టు మేరకు ప్రతి కేసుకు సంబంధించిన వివరాలు సి.డి ఫైల్‌లో ఉంచి దర్యాప్తు ప్రక్రియ సజావుగా జరిగేలా, దర్యాప్తు నైపుణ్యం పెంపొందించుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నేర సమీక్షా సమావేశంలో, ప్రతి రోజు తాము ఇచ్చే ఆదేశాలను క్రింది స్థాయి సిబ్బందికి తెలియచేయాలని ఆదేశించారు. స్టేషన్ ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుధ్యంపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వారంలో ఒక రోజు పిటిక్ వర్క్ లో భాగంగా స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు.ఆయా గ్రామాలలో అసాంఘిక కార్యక్రమాల కు పాల్పడే వారి కార్యకలాపాలపై నిఘా ఉంచాలని జిల్లా ఎస్.పి ఆదేశించారు. జిల్లా ఎస్.పి వెంట అదనపు ఎస్.పి జి.వెంకట రాముడు, ఒంటిమిట్ట సి.ఐ కృష్ణంరాజు నాయక్, సిద్దవటం ఎస్.ఐ వెంకట నాగ చిరంజీవి, అట్లూరు ఇంచార్జ్ ఎస్.ఐ రాజు, సిబ్బంది ఉన్నారు.

చంద్రన్న దుకాణాల కై ఎదురుచూస్తున్న మందుబాబులు

విశాలాంధ్ర -అట్లూరు: ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన తర్వాత మందు బాబులకు ఆశలు చిగురించాయి. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల పాలనలో కల్తీ, నాసిరకం మద్యం తాగి కొంతమంది మృతిచెందారు. కొంతమంది మందుబాబులు అనారోగ్యాలతో ఆసుపత్రుల పాలయ్యారు. రకరకాల బూమ్, బూమ్ వంటి నూతన బ్రాండ్ల పేరుతో నాసిరకం మద్యం అధిక రేట్లతో విక్రయిస్తూ వచ్చారు. అనేక నిబంధనలు పెట్టి మద్యం దుకాలను గ్రామాలకు దూరంగా ఏర్పాటు చేశారు. అలవాటు ఉన్న వాళ్ళు తప్పనిసరిగా వ్యయ ప్రయాసతో మద్యం దుకాణం వద్దకు వెళ్లి తాగు తున్నారు. గత ప్రభుత్వం మద్యం దుకాణాలను అంచలంచెలుగా తగ్గిస్తామని హామీ ఇచ్చి దుకాణాలను తగ్గించ లేదు. కానీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి నిరుపేద కూలీల చీప్ లిక్కర్ మద్యం బాటిల్ ఖరీదు 130, రూపాయలకు, మరి కొన్ని కొత్త బ్రాండ్‌లు రూ.150, 200,250 ఇలాఅమ్ముచున్నారు. గత ప్రభుత్వంలో ఇదే బాటిల్ రూ.70 అమ్మవారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారంలో కూడా మద్యం పాలసీని గురించి నారా చంద్రబాబు నాయుడు ఎక్కడ మాట్లాడలేదు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన తర్వాత మద్యం పాలసీని పాత పద్ధతిలోనే కొనసాగిస్తానని తక్కువ ధరకేనాణ్యమైన పాత మద్యం బ్రాండ్లను అక్టోబర్ ఒకటో తేదీ నుండి లాటరీ పద్ధతి ద్వారా మద్యం దుకాణాలను దక్కించుకున్న యజమానులు మద్యం సరఫరా చేస్తారని మందుబాబులు ఎదురుచూస్తున్నారు.

సిద్ధవటం పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ

విశాలాంధ్ర- సిద్ధవటం : మండల కేంద్రమైన సిద్దవటం పోలీస్ స్టేషన్ బుధవారం కడప జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆకస్మిక తనిఖీ చేసి పలు రికార్డు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎస్సైలు పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి పిటిషన్ తీసుకొని నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోవాలని ఆదేశించారు ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో నిర్దిష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు పాత నేరస్తులు నడవడిక ఎలా ఉందో వ్యక్తిగతంగా మాట్లాడి వారి జీవన విధానం డబ్బు ఎలా సంపాదిస్తున్నారు అని తెలుసుకోవాలన్నారు. పాత నేరస్తులు నేరాల్లో పాల్గొంటున్నారా లేదా అనే సమాచారాన్ని వారితో మాట్లాడి వివరాలు సేకరించాలని ఆయన ఆదేశించారు. వారి రోజువారి కార్యక్రమాలపై ప్రత్యేక నిఘావేసి ఉంచాలని, వివిధ కేసుల్లో పట్టుబడ్డ వాహనాలకు త్వరగా డిస్పోజ్ చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు పోలీస్ స్టేషన్ ఆవరణము పరిశుభ్రంగా ఉంచు కోవా లని పారిశుద్ధంపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. వారంలో ఒకరోజు పిటిక్ వర్క్‌లో భాగంగా పరిసర ప్రాంతాలు శుభ్రంగా పెట్టుకోవాలని తెలియజేశారు. ప్రతిరోజు గ్రామాలకు వెళ్లి ప్రజలతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు పరిష్క రించడానికి కృషి చేయాలని ప్రజలకు మెరుగైన సేవలు అందిం చాలని పల్లె ప్రాంతాల్లో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈబి జిల్లా అదనపు ఎస్పీ వెంకట రాములు, ఒంటిమిట్ట సీఐ కృష్ణంరాజు నాయక్, ఎస్సై వెంకట నాగ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలకు ప్రత్యేక చర్యలు

విశాలాంధ్ర-గాలివీడు:నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించుటకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం గోరాన్ చెరువు పంచాయితీ కరిమిరెడ్డీ గారిపల్లెకు సమీపంలోని క్రాకర్స్ గోదామును ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రాగునీటి సమస్య పరిష్కారానికి ఇప్పటికే పలు ప్రాంతాల్లో బోర్లు వేశామని, తొందర్లో వాటికి మోటర్లు అమర్చి ప్రజలకు త్రాగునీటి సమస్యను తొలగిస్తున్నామన్నారు. మిగిలిన ప్రాంతాల్లో కూడా తొందర్లో తాగునీటి బోర్లు వేయడం జరుగుతుందని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో సిమెంట్ రోడ్లు,తారు రోడ్లు, ఫార్మేషన్ రోడ్లను వేయుటకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పార్థసారధి రెడ్డి ,మాజీ ఎంపీటీసీలు రెడ్డి ప్రసాద్ రెడ్డి, ప్రభాకర్ నాయుడు,మాజీ వక్ఫ్ బోర్డ్ నెంబర్ మహబూబ్ బాషా, టిడిపి నాయకులు ధర్మారెడ్డి, వెంకట రమణారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, నాగేశ్వరరావు, వీర రాఘవులు, శ్రీకాంత్ రెడ్డి, శేఖర్ రెడ్డి, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

కర్మక్రియల్లో టిడిపి ఇంఛార్జి తనయుడు వికాస్ రెడ్డి

విశాలాంధ్ర -రైల్వేకోడూరు:చిట్వేల్ మండలం తిమ్మాయిగారిపల్లి టిడిపి నాయకులు సామాజిక సేవకులు పేదల పాలిట పెన్నిధి కావుటూరు రవీంద్ర నాయుడు తల్లి కృష్ణమ్మ పెద్దకర్మకు బుధవారం టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి పాల్గొని ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి, కూటమి నాయకులు రాజంపేట పార్లమెంట్ సభ్యులు పులెల రమేష్ బాబుపాల్గొన్నారు.

ఘనంగా వీరనాగమ్మ పదవి విరమణ

విశాలాంధ్ర - సుండుపల్లె : మండలం పెద్ద మాదిగపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయు రాలుగా పనిచేసే ఆగస్టు 31వ తేదీన స్వచ్ఛంద పదవీ విరమణ జి వీరనాగమ్మ పదవీ విరమణ చేశారు,ఈ సందర్భంగా ఆమెను సుండుపల్లె పాఠశాల ప్రధానో పాధ్యా యులు వి జయన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎంఈఓ బి వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ 35 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యోగ ప్రస్థానంలో చాలా బాధ్యతాయుతంగా పనిచేసే విద్యా ర్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దినటువంటి వీరనాగమ్మ ఎందరో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ఆదర్శప్రాయులు అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్టియు మండల అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి,పిఆర్‌టియు అధ్యక్షులు నాగరాజు నాయక్,ఆర్జెయుపి సిద్దు నాయక్, యుటిఎఫ్ నాయకులు నరేంద్ర రాజు, పాఠశాల ఉపాధ్యా యినీ ఉపాధ్యాయులు మురళీధర్ రాజు,శాంతి,హరికుమార్,అశోక్ రాజు,ఆంజనేయులు,సి ఆర్ పి గంగయ్య పాఠశాల కమిటీ చైర్మన్ లుపాల్గొన్నారు.

గురువులకు వందనాలు.. వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర- రాయచోటి టౌన్: గురువులేనిదే సమాజం లేదని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువు దైవంతో సమానమని, తల్లిదండ్రులు జన్మ ను ఇస్తే గురువు అక్షర జ్ఞానం ప్రసాదించి జీవితంలో వెలుగులు నింపుతారన్నారు. విద్యార్థులు తమ సామర్థ్యాన్ని సాకారం చేసుకునే దిశగా చేసుకునే ప్రయాణంలో ఉపాధ్యాయులు వారధిగా వుంటా రన్నారు. విద్యార్థుల ఉన్నతికి అడుగడుగునా స్ఫూర్తిని నింపుతున్న ఉపాధ్యాయ లోకానికి శ్రీకాంత్ రెడ్డి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

జాగ్రత్తలు పాటిద్దాం..ఉత్సవాలు విజయవంతం చేద్దాం

అందుబాటులోకి సింగిల్‌విండో విధానం..సీఐ నరేష్‌బాబు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : గణేష్ మండపాల ఏర్పాటుకు సంబంధించి ప్రజ లకు అన్ని రకాల అనుమతులు మంజూరు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సింగిల్‌విండో విధానం అందుబాటులోకి తీసుకొచ్చి సులభతరం చేసిందని అర్బన్ సీఐ నరేష్‌బాబు తెలిపారు. అగ్నిమాపక, పురపాలిక, విద్యుత్, పోలీసు శాఖల నుంచి నిరభ్యంతర పత్రం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. దీనిలో భాగంగా ప్రజలు 79950 95800 నెంబరుకు హాయ్ అని సందేశం పంపిస్తే నిరంభ్యంతర పత్రం కోసం అనుసరించాల్సిన ప్రక్రియ మొత్తం వాట్సప్ ద్వారా ఫోన్‌కు వస్తుందని చెప్పారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు..విగ్రహాలను రహదారులకు దూరంగా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. కమిటీ సభ్యుల ఆధార్‌కార్డులు, చిరునామా, ఫోన్‌నెంబర్లు తీసుకోవాలి. వినాయక చవితి మండపాల వద్ద ఎక్కువ శబ్దం వచ్చే స్పీకర్లను ఉపయోగిం చరాదు. ఉదయం 6గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. భద్రతా కమిటీ సభ్యులు రాత్రులు మండపాల వద్దే ఉండాలి. వినాయక నిమజ్జనం చేసే రూట్‌మ్యాప్‌ను ముందుగా పోలీసులకు తెలియజేయాలి. వినాయక ఉత్సవ మండపాల వద్ద, ఊరేగింపుల్లో బాణాసంచాను ఉపయోగించరాదు. నిమజ్జనం సమయంలో అశ్లీల నృత్యాలు, డీజే శబ్దాలు చేయకూడదు. ఇతర వ్యక్తులను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించరాదు. నిర్దేశించిన విధంగా ఊరేగింపు ప్రారంభించి నిర్ణీత సమయంలో నిమజ్జనం చేయాలి. ప్రధానంగా నిమజ్జన జరిగే ప్రాంతాల్లో చిన్న పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి. వినాయక చవితి ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టామని సీఐ నరేష్‌బాబు వివరించారు. అన్ని వర్గాల ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించుకోవాలని సూచించారు. ఉత్సవాల నిర్వహణపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. విగ్రహాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు అన్ని రకాల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉందన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

ఎమ్మెల్యే మహమ్మద్ షాజన్ భాష

విశాలాంధ్ర-మదనపల్లి: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ భాష అన్నారు. బుధవారం స్థానిక చంద్ర కాలనీ నందు గురుకుల పాఠశాల లో మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా చెట్లు నాటే కార్యక్రమంలో పాల్గొని అనంతరం శాసనసభ్యులు మహమ్మద్ షాజహాన్ భాష విద్యార్థులతో కలిసి భోంచేసి వారి యొక్క బాగోగులు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల కోరిక మేరకు వేడినీళ్ల కోసం సోలార్ ఏర్పాటు చేస్తామని పిల్లలు ఆడుకోవడానికి కోసం పార్కు ఒకటి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రెండో వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి రాగినేని రఘుపతి నాయుడు, తెదేపా యువ నాయకులు జునైదు అక్బరి, షంషేర్, నాదెళ్ల శివన్న, భూమి సీడ్స్ రమణ, వేమయ్య గౌడ్, శ్రీనివాసులురెడ్డి, కుమార్ గౌడ్, కరమల తరుణ్, చంద్ర, జాఫర్ ఉన్నీసా, రెడ్డిభూ , ఇంతియాజ్ జెసిపి వేణు, బాలు, పూలకుంట్ల హరి,తదితరులు పాల్గొన్నారు.

నేడు గురుపూజోత్సవ సందర్భంగా సత్కారాలు

విశాలాంధ్ర- పీలేరు: మానవతా సాంఘిక సేవా సంస్థ చైర్మెన్ రామచంద్ర ఆధ్వర్యంలోగురుపూజోత్సవ సందర్భంగా 26 మందికి సత్కారాలు చేయనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవం (టీచర్స్ డే) సందర్భంగా మానవతా సాంఘిక సేవా సంస్థ, పీలేరు మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం జడ్పీ హైస్కూల్ పీలేరు మైన్(నెహ్రూ బజార్)నందు విశిష్ట సేవలు అందించిన 26 మంది రిటైర్డ్(విశ్రాంత)ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను సత్కరించే కార్యక్రమం నిర్వహించ బడుతుందని తెలిపారు..సన్మాన గ్రహీతలకు శాలువ,హారము తో పాటు మెమోంటో సమర్పించడం జరుగునని తెలిపారు .సన్మాన కార్యక్రమం మానవత పీలేరు మరియు.అధ్యక్షులు శెట్టి సుబ్రహ్మణ్యం సభ్యులు రామకృష్ణ ,కార్యదర్శి సురేష్ కార్యక్రమానికి సంస్థ సభ్యులు,హితులు,సన్నిహితులు ఉపాధ్యాయులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

మండల సమస్యలపై నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి వినతి

విశాలాంధ్ర - సుండుపల్లె : మాజీ ముఖ్య మంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు మహదేవ ఆధ్వర్యంలో సానిపాయి మర్రి చెట్టుదగ్గర కలిసి మండల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. సుండుపల్లె మండలంలో దళిత గ్రామాలు సాంసేనిగడ్డ,గడ్డమాదిగపల్లి, ఎగువమాలపల్లి, కుప్పగుట్టమాదిగపల్లె నుండి పశువులు పోవడానికి బహుద నది వరకు రోడ్డు పీలేరు రోడ్ నుంచి వైఎన్ పాలెం రోడ్డు, పీలేరు రోడ్ నుంచి బాటమాదిగపల్లి వరకురోడ్డు వసతి కావాలన్నారు. అలాగే వివిధ గ్రామాలకు తాగునీటి సమస్యలు ఉన్నందున సమస్యలు పరిష్కరించాలన్నారు. జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు మరియు మండల ఎమ్మార్పీఎస్ నాయకులు శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గద్దం మహదేవ మాదిగ ఇనుకొండ పాలెం కేశవులు నాయుడు చంద్రప్ప నాయుడు మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు నాగలేసు,ఎంపీ ఎస్ నాయకులు నాగరాజు,కొప్పు రమణయ్య మండల ఎమ్మార్పీఎస్ నాయకుడు ఓ.నాగేశ్వర, బాలు, రెడ్డయ్య, ఆంజనేయులు వీర నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

చిత్రకళ ప్రదర్శనను సందర్శించిన విద్యార్థులు

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయ ఫైన్ ఆర్ట్స్ శాఖ ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ ను నగరంలోని కడప పబ్లిక్ పాఠశాల విద్యార్థులు సందర్శించారు. ఈనెల 28వ నుంచి సెప్టెంబరు 5వ తేదీ వరకు ప్రదర్శన కొనసాగుతోంది. ఆర్ట్ గ్యాలరీలో శిల్పకళ, చిత్రకళ, ప్రింట్ మేకింగ్, డిజైన్లను విద్యార్థులు తిలకించారు. ఈ సందర్భంగా లలిత కళల శాఖ విభాగాధిపతి డా. కోటా మృత్యుంజయరావు విద్యార్థులకు కళల గురించి పరిచయం చేశారు. చిత్రకళ శిల్పకళ భవిష్యత్తు అవకాశాలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫైన్ ఆర్ట్స్ శాఖ అధ్యాపకులు సిహెచ్ వెంకటేష్, చిన్న రాయుడు, బి.ఈరప్ప, డా. రెడ్డి శేఖర్ రెడ్డి లు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పక్కదారి

విశాలాంధ్ర -కమలాపురం : 110 బ్యాగుల రేషన్ బియ్యం పక్కదారి మళ్లీ నెట్టుతెలుగు యువత జిల్లా అధ్యక్షుడు పుత్తా ఎల్లారెడ్డి స్థానిక తహసిల్దార్ శివరామిరెడ్డి ఫిర్యాదు చేశారు. మండలం సంబటూరు గ్రామం ఎఫ్.పి షాపులో 110 బ్యాగులు వీఆర్ఏ వీఆర్వో ఆర్ఐలు కలిసి అమ్ముకున్నారని ఆయన ఫిర్యాదుల పేర్కొన్నారు. ఈ విషయమై గత కొంతకాలంగా రెవెన్యూ అధికారులు ఆర్ఐను అడుగుతున్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన మీడియాకు తెలిపారు. గత మూడు నెలలుగా ఇదే పరిస్థితి కొనసాగుతోందంటూ ఆయన ఆరోపణ. ఈ విషయమై తాసిల్దార్ ని వివరణ కోరగా విచారించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

అత్యుత్తమ పరిశోధనా ఫలితాలు రావాలి

వైవియు విసి ఆచార్య కె. కృష్ణారెడ్డి

విశాలాంధ్ర-కడప వైవీయూ: అత్యుత్తమ ప్రమాణాలతో పరిశోధనా ప్రాజెక్టులు పూర్తి చేయాలని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి అన్నారు. ఆయన కుల సచివులు ఆచార్య ఎస్ రఘునాథరెడ్డి తో కలిసి పరిశోధకులతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఏ యూనివర్సిటీకి రాని విధంగా 54 పరిశోధన ప్రాజెక్టులు వైవియుకు లభించాయని ఆ విశ్వాసాన్ని కొనసాగించేలా పరిశోధనలు పూర్తిచేసి పరిశోధన పత్రాలు ప్రఖ్యాత జర్నల్స్ లో ప్రచురితమయ్యేలా చూడాలన్నారు. వెనువెంటనే ప్రాజెక్టు ఫెలోలను నియమించుకోవాలని సూచించారు. ప్రాజెక్టులు పొందిన సైన్స్ ఆర్ట్స్ విభాగ ఆచార్యులు, సహాయ, సహ ఆచార్యులు పరిశోధన అనుమతి పత్రాలను అందజేశారు.

రెండు ద్విచక్ర వాహనలు ఢీ ఒకరు మృతి ఇద్దరికీ గాయాలు

విశాలాంధ్ర- పీలేరు : రెండు ద్విచక్ర వాహనలు ఢీకొని ఒకరు మృతి ఇద్దరికీ గాయాలైన సంఘటన బుధవారం పీలేరు మండలంలో చోటుచేసుకుంది. కలకడకు చెందిన సోహైల్ జావిద్ ద్విచక్ర వాహనంలో పీలేరుకు వస్తుండగా పీలేరు నుంచి చినకంపల్లి కి చెందిన అబ్దుల్లా ద్విచక్ర వాహనంలో స్వగ్రామానికి వెళ్తున్నారు. ఇరువురి ద్విచక్ర వాహనాలు పొంతలచెరువు క్రాస్ వద్ద బలంగా ఢీ కొన్నాయి ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంలో వస్తున్న ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని 108 ద్వారా పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మిగతా ఇద్దరిని మెరుగైన చికిత్స నిమిత్తం తిరుపతి రుయాక తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై బాలకృష్ణ తెలిపారు.

పీలేరు ఎమ్మెల్యే పరామర్శ

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కలకడ కు చెందిన సోహైల్ జావిద్ మృతదేహాన్ని పరమశించారు. ప్రమాద సంఘటనపై ఆరా తీశారు. వైద్యులను అడిగి తెలుసుకున్నారు. గాయపడిన వారికీ మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

రంగమ్మ మృతదేహాన్ని నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు మండలం వేపులపైలు పంచాయితీ గాయం వారిపల్లెకు వైసీపీ నేతలు గాయం వెంకటరమణారెడ్డి, గాయం పుల్లారెడ్డి, గాయం భాస్కర్ రెడ్డిల తల్లి రంగమ్మ మృతదేహాన్ని పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సందర్శించి పరామర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో మదనపల్లికి చెందిన పారిశ్రామికవేత్త, వైసిపి నేత, మాజీ ఎమ్మెల్యే దేశాయి తిప్పారెడ్డి, పీలేరు సర్పంచ్ హబీబ్ భాష, సదుం వైస్ ఎంపీపీ ధనుంజయ రెడ్డి,ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాలు ఏర్పాటుకు పోలీసు అనుమతి తప్పనిసరి

విశాలాంధ్ర - సుండుపల్లె : వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ని విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు పోలీసుల అనుమతి తప్పనిసరి అని ఎస్సై ముత్యాల శ్రీనివాసులు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగిల్ విండో విధానంతో గణేష్ ఉత్సవాల అనుమతులు తీసుకువచ్చని లేక "7995095800" మొబైల్ నంబర్ కు వాట్సప్ ద్వారా "హాయ్" అని సందేశం పంపిస్తే చాలన్నారు, ఎన్ఓసి పత్రం కోసం అనుసరించవలసిన ప్రక్రియ మొత్తం మీ వాట్సప్‌కి వస్తుందన్నారు. ట్రాఫిక్ కువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. మండపాల వద్ద వాహనాలు పార్కింగ్ చేయకుండా జాగ్రత్తలు పాటించాలని, వాహనాలపై ఇటువంటి అనుమానాలు వచ్చిన వెంటనే పోలీస్ అధికారులకు తెలియపరచాలన్నారు. నిబంధనలకు అనుగుణంగా లౌడ్ స్పీకర్లు రాత్రి పది గంటల నుండి ఉదయం 6 గంటల వరకు వినియోగించరాదన్నారు. మండపాల వద్ద ఇసుక బస్తాలు, నీటి బకెట్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

వరద బాధితులకు అండగా

రిటైల్ అండ్ హోల్సేల్ మెడికల్ షాప్స్

- మదనపల్లి నుండి విరివిగా మందులు వితరణ
- ఔషధ తనిఖీ అధికారి పి.కేశవరెడ్డి పర్యవేక్షణ

విశాలాంధ్ర-మదనపల్లె : వైద్య ఆరోగ్యశాఖ మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు విజయవాడ వరద బాధితులకు తమవంతు సాయంగా మదనపల్లి ఔషధ తనిఖీ అధికారి పి.కేశవరెడ్డి సూచనలతో అన్ని మెడికల్ షాప్స్ రిటైల్ అండ్ హోల్సేల్ యాజమానులతో మాట్లాడి అన్ని మందులు సమకూర్చే వరకు ఎంతో శ్రమించడంతో పాటు సేకరించిన మందులను భద్రంగా ప్యాక్ చేపించి ప్రత్యేక వాహనంలో సోమవారం మందులు పంపడం జరిగింది. వరదలు సమయంలో ప్రజల రోగాలు బారిన పడకుండ వారి ఆరోగ్య పరిరక్షణ కోసం ఎంతో మంది దాతలు ముందుకొచ్చి ఉచితంగా మందులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఔషధ తనిఖీ అధికారి పి.కేశవరెడ్డి మాట్లాడుతూ విజయవాడ వరద బాధితుల ప్రాణాలను కాపాడటం కోసం మానవత్వాన్ని చాటిన మదనపల్లి రిటైల్ అండ్ హోల్సేల్ దుకాణదారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సీమాంధ్ర డ్రగ్స్ డీలర్స్ అండ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి,సత్యనారాయణ మెడికల్స్ నిర్వాహకులు సత్యప్రసాద్ మాట్లాడుతూ వరదల సమయంలో బాధితులకు తాము సైతం అండగా నిలవడానికి అవకాశం కల్పించిన మదనపల్లి ఔషధ తనిఖీ అధికారి పి.కేశవరెడ్డి మరియు కార్యాలయం సిబ్బంది హరినాథుకి హృదయ పూర్వక అభినందనలు తెలుపుతున్నామన్నారు.

రైతులకు వ్యవసాయ పద్ధతులపై అవగాహన

- జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ వెల్లడి

విశాలాంధ్ర-మదనపల్లె : రైతులకు మేలైన వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించడమే పొలంబడి కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ పేర్కొన్నారు. బుధవారం మదనపల్లి మండలం కోళ్లబైలు గ్రామం, మేకలవారి పల్లిలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పొలంబడి ద్వారా మేలైన వ్యవసాయ పద్ధతులను రైతులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. మెరుగైన వ్యవసాయ పద్ధతులు ద్వారా పండించిన వేరుశనగ పంటను ఇండ్ గ్యాప్ సర్టిఫికేషన్ చేయించడం జరుగుతుందని,ఈ సర్టిఫికేషన్ పొందిన పంటకు అధిక ధర చెల్లించడం జరుగుతుందని వివరించారు. ఈ పంటను మదనపల్లిలో మర్యాద రామన్న పట్నం ఎఫ్.పి.ఓ ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని చెప్పారు. కావున రైతులందరు కూడా వ్యవసాయ శాఖ ద్వారా మెరుగైన వ్యవసాయ పద్ధతులను తెలుసుకొని పాటించి అధిక దిగుబడులను సాధించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగ ప్రసాద్,జిల్లా టెక్నికల్ ఏవోలు వెంకట మోహన్,రమేష్ రాజు,మదనపల్లి రైతు సేవా కేంద్రం సిబ్బంది,మదనపల్లి ప్రకృతి వ్యవసాయం సిబ్బంది,మర్యాద రామన్నపట్నం అమరేంద్ర మరియు రైతులు పాల్గొన్నారు.

ఆప్కాస్ మెడికల్ వర్కర్స్‌కు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి ప్రభుత్వ సర్వజన భోదన ఆసుపత్రిలో ఏడాదిగా విధుల్లో ఉన్న ఆప్కాస్ మెడికల్ వర్కర్స్ వేతనాల గురించి అధికారులు పట్టించుకోవడం లేదని, ఫిర్యాదు చేస్తే జీతాలు ఇవ్వకపోగా మెమోలు ఇస్తున్నారని తక్షణమే పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించడానికి ఆప్కాస్ అధికారులకు చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తోపు కృష్ణప్ప, ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల కోరారు. వేతనాలు చెల్లించాలని కోరుతూ రెండవ రోజు బుధవారం నల్ల రిబ్బన్లతో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో హరికృష్ణ, జ్ఞాన శేఖర్, మాధవి, ప్రభావతి, రేవతి, గంగాదేవి,అప్సానా,మృదుల,ఉష, చంద్రిక, సుబ్బు, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు

నిత్యవసర ధరలు తగ్గించాలి సిపిఐ డిమాండ్

విశాలాంధ్ర- పీలేరు: రాష్ట్ర వ్యాప్తంగా నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక తాహసిల్దార్ క్రాంతికుమార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి టివిల్ వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెట్రోల్, డీజిల్, వంటనూనె, గ్యాస్, కందిపప్పు, తదితర నిత్యవసర వస్తువులు యొక్క ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ప్రస్తుత ప్రభుత్వమైన వీటి ధరలు తగ్గించాలని వారు కోరారు సామాన్య మధ్యతరగతికి కుటుంబాలకు సంబంధించిన ప్రజలు, నిత్యవసర వస్తువులు యొక్క ధరలు భరించలేక చాలా ఇబ్బందులు పడుతున్నారు అన్నారు రోజు కూలీలు రోజంతా కష్టపడి పని చేస్తే వారికి వచ్చేది కేవలం 200 రూపాయలు మాత్రమేనని అలాంటివారు సరైన ఆహారం తినలేక పోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు శ్రీనివాసులు, డప్పు కళాకారులు, చిన్న రెడ్డప్ప, రమణ, బయన్న తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకులను ఏర్పాటు చేసి పర్యావరణాన్ని రక్షిద్దాం

- మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.కృష్ణవేణి పిలుపు

విశాలాంధ్ర-మదనపల్లె : వినాయక చవితిని దృష్టిలో ఉంచుకొని పట్టణంలోని స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మట్టి వినాయకులను ప్రోత్సహించడంపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.కృష్ణవేణి మాట్లాడుతూ వినాయకచవితికి పూజించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వలన పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని,చెరువులు,నదులు కలుషితమ వుతున్నాయని దానిని నివారించడానికి మట్టి విగ్రహాలు కొని లేదా స్వంతంగా చేసి పూజించవచ్చని తెలియజేశారు. ఈ సంస్కృతిని ప్రోత్సహించడానికి విద్యార్థులలో చైతన్యం తీసుకురావడానికి మట్టి విగ్రహాల తయారీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎకో ఫ్రెండ్లీ క్లబ్ కన్వీనర్ జి.కుసుమ ప్రియ తెలియజేశారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సూర్య శేఖర్ రెడ్డి,సుబ్బారాయుడు,గురుమూర్తి,విష్ణు ప్రియ,నమ్రత,జ్యోతి,మోహన వల్లి,హాజీరా ఖానం తదితరులు పాల్గొన్నారు.

శ్రేష్ట గురు అవార్డ్ అందుకున్న మురళీధర్ రాజు

విశాలాంధ్ర- పీలేరు: పీలేరుకు చెందిన జలకనూరి మురళీధర్ రాజు శ్రేష్ట గురు అవార్డ్ అందుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతిలోని ఉయ్ సపోర్ట్ చార్ట్ బుల్ ట్రస్ట్ మరియు రేవతి ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువులను సత్కరించడంలో భాగంగా వారి ఆహ్వానం మేరకు జలకనూరి మురళీధర్ రాజు, అనేక సంవత్సరాలు తెలుగు గురువుగా పనిచేసి తెలుగు బోధనలో,మరియు తెలుగు అభ్యున్నతికి కృషి చేస్తూ, ప్రశంసలు అందుకొన్న మురళీధర్ రాజు కు ఆసంస్థల అధినేతలు తహసున్నీసా బేగం,మరియు డీ.జీ.రామమూర్తి, ముఖ్య అతిథులు తిరుపతి ఉప విద్యాశాఖాధికారి కే.బాలాజీ, జీనియస్ స్కూల్ డైరెక్టర్ సంగరాజు భాస్కర్ రాజు, ప్రసన్న భారతి ఎడ్యుకేషనల్ చైర్మన్ ఈశ్వరయ్య, డాక్టర్ సి నారాయణస్వామి చేత శ్రేష్ట గురు అవార్డ్ ను అందుకొన్నారు. తనను ఆహ్వానించి ఉయ్ సపోర్ట్ చార్ట్ బుల్ ట్రస్ట్ , రేవతి ఫౌండేషన్ సంస్థలకు, ధన్యవాదాలు తెలిపారు.

వరద బాధితులను ఉదారంగా ఆదుకుందాం: ఎమ్మెల్యే షాజహాన్ బాషా

- తనవంతుగా రూ.2 లక్షలు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మదనపల్లె : భారీ వర్షాల కారణంగా సంభవించిన వరదలతో సర్వం కోల్పోయిన బాధితులను ఉదారంగా ఆదుకుందామని,తనవంతు సాయంగా రూ.2 లక్షలు అందజేస్తున్నట్లు మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. బుధవారం తన నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గతంలో ఎన్నడూ లేనివిధంగా కురిసిన అతి భారీవర్షాలు ఏపీపై పెనుప్రభావం చూపాయన్నారు. కోస్తాలోని పలు జిల్లాల్లో అనేక గ్రామాలు నీట మునిగి,వేలాదిమంది ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ నిరంతరం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తూ సహాయక చర్యలు చేపట్టి బాధితులకు భరోసానిస్తున్నారన్నారు. వారి స్ఫూర్తితో మదనపల్లి నియోజకవర్గం నుండి విరాళాల సేకరించి బాధితులకు అండగా నిలుస్తామన్నారు. మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వంపై బురదజల్లుతున్నారని,ఇది సమంజసం కాదన్నారు. ప్రభుత్వానికి తగు సలహాలు,సూచనలు ఇచ్చి బాధితులకు అండగా నిలవాలని హితవు పలికారు. వైకాపా పాలనలో ఆయన ఏనాడు తాడేపల్లి ప్యాలెస్ వదిలి రాలేదని,విజయవాడ నగరంలో ఎక్కడా కనీస సౌకర్యాలు కల్పించలేదని విమర్శించారు. వైకాపా నాయకుల మితిమీరిన ఆక్రమణల వల్లే ఇలాంటి పరిస్థితులు చోటు చేసుకుంటున్నాయని ఆరోపించారు. ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సబ్ కలెక్టర్ కార్యాలయం ఘటనను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. కబ్జాలు ఆక్రమణలు ఎవరు చేశారో అనే దానికి 2024 ఎన్నికల ఫలితాలు నిదర్శనమని ఆయన చెప్పుకొచ్చారు. ఇది విమర్శలు చేసుకునే సమయం కాదని,వరదలతో సర్వం కోల్పోయిన వారికి రాజకీయాలకు అతీతంగా ఆపన్న హస్తం అందిద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నాదెళ్ల విద్యాసాగర్,రాటకొండ గుర్రప్ప నాయుడు,నవీన్ చౌదరి,నాగూర్ వలి,షంషీర్,యర్రబల్లి వెంకట రమణారెడ్డి, తమ్మిశెట్టి రామకృష్ణ,కంచర్ల మల్లికార్జున నాయుడు, రాటకొండ శ్రీనివాసులు నాయుడు,రామిశెట్టి (కమలామ్రి) కృష్ణకత్తి లక్ష్మన్న,జెసిబి వేణు,జెసిబి మధుసూదన్ రెడ్డి,విజయమ్మ, జీవి నాయుడు,బీదం గురునాథ్ యాదవ్,ప్రభాకర్,రెడ్డి రాయల్స్,అన్సర్ బాషా,మడితం రమణ,ఎంపిటీసీ దేవేంద్ర మరియు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల వరుస దాడులు బెంబేలెత్తిపోతున్న ఇసుకాసురులు

విశాలాంధ్ర- గాలివీడు: అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న అక్రమార్కు లపై గత వారం రోజులుగా పోలీసులు వరుస దాడులతో పరుగులు పెట్టిస్తున్నారు. ఇదే క్రమంలో బుధవారం మండలంలోని తలముడిపి గ్రామం వద్ద పాపాఘ్ని నది నుండి గాలివీడుకు అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను గరుగుపల్లి క్రాస్ వద్ద పట్టుకుని ట్రాక్టర్ ను సీజ్ చేసి వెంకటరమణ మీద కేసు నమోదుచేసినట్లు ఎస్సై పి.రామకృష్ణ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇదిలావుండగా ఓవైపు పోలీసుల మెరుపు దాడులతో బెంబేలెత్తుస్తుంటే మరోవైపు ఇసుకాసురులు మాత్రం ఎత్తుకు పైఎత్తులు వేస్తూ ఇసుకను అక్రమంగా తరలించే పనిలో నిమగ్నమయ్యారు. ఇసుకతో అధిక మొత్తంలో డబ్బులు సంపాదించడం అలవాటు చేసుకున్న కొంతమంది ఇసుకాసురులు రింగ్‌గా ఏర్పడ్డారు. పోలీసుల కదలికలు ఎప్పటికప్పుడు గమనిస్తూ చాకచక్యంగా రాత్రికి రాత్రే ఇసుక లోడింగ్ చేసి అర్ధరాత్రి రవాణా చెయ్యడం పరిపాటిగా మారిపోయింది. గత వారం రోజులుగా గాలివీడు పోలీసులు వరుస దాడులు చేసి మూడు ట్రాక్టర్లను సీజ్ చేసినా ఇసుక అక్రమ రవాణా ఆగడం లేదు. ఇప్పటికైనా నదీ పరీవాహక ప్రాంతాల్లో ఇసుక త్రవ్వకాలపై మరింత నిఘా పెంచి స్పెషల్ పార్టీలను ఏర్పాటు చేసి అక్రమ ఇసుక తరలింపును అడ్డుకట్టవేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వరద సహాయక చర్యల్లో మున్సిపల్ కమీషనర్

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ నందు 54వ డివిజన్‌లోని వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజలకు శానిటేషన్ మరియు సహాయక చర్యలలో ప్రొద్దుటూరు మున్సిపల్ కమీషనర్ జి.రఘునాధ రెడ్డి, బీసీ వెల్ఫేర్ మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ సహాయక చర్యలను పర్యవేక్షించారు.

నూతన ఎక్స్‌క్లూసివ్ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే వరద

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక కొర్రపాడు రోడ్డులోని ఎస్ఎస్ మాల్ నందు దండపాణి వ్యాపారాల అధినేత దండపాణి శ్రీనివాస్ కుమార్ వారి నూతన ఎక్స్‌క్లూసివ్ షోరూమ్‌ను బుధవారం నాడు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరదకు దండపాణి కుటుంబసభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి దండపాణి కుమార్ వారి కుటుంబసభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వీఎస్ ముక్తియార్, ఈవి సుధాకర్ రెడ్డి, బొగ్గుల సుబ్బారెడ్డి, కమాల్‌బాషా, ధనిరెడ్డి రామచంద్రారెడ్డితో పాటు పెద్దఎత్తున టీడీపీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

రాయలసీమకు రాజధాని కేటాయించండి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాయలసీమకు రాజధాని కేటాయించాలని రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ములపాకు ప్రతాప్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గడ్డం నరసింహులు మాదిగ, రాయలసీమ విధ్యార్థి సమితి జిల్లా అధ్యక్షుడు పుల్లయ్య మాదిగలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం అమరావతి, విజయవాడ వర్షాలకు మునిగిపోతుందని, ఎటువంటి వరద ముప్పు లేని రాయలసీమలో రాజధాని నగరం నిర్మితమైతే వెనుకబడ్డ రాయలసీమకు న్యాయం జరుగుతుందని, కర్నూలు లేదా కడపలో రాజధాని కేంద్రంగా ఏర్పాటుచేయాలని అన్నారు. రాయలసీమ నుండి నిరుద్యోగ యువత బెంగుళూరు, హైదరాబాద్, చెన్నై లాంటి ప్రాంతాలకు వలస పోతున్నారని, పట్టుమని ఒక 1000మందికి కూడ ఉపాధి కల్పించలేని పరిస్థితులు రాయలసీమలో ఉన్నాయని, పెద్ద ఫ్యాక్టరీలు సంస్థలు రాయలసీమలో లేవన్నారు. శ్రీ బాగ్ ఒప్పందం ప్రకారం రాయలసీమలో రాజధాని ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందని, పెద్ద మనుషుల ఒప్పందం ప్రకారం రాజధాని ఏర్పాటుచేయాల్సిందే అని, ఇప్పటికే రాయలసీమ యువత నిరాశ నిస్పృహలో ఉన్నారని, రాయలసీమలో రాజధాని ఏర్పాటుకాకపోతే ప్రత్యేక రాయలసీమ రాష్ట్రమే శరణ్యమని, రాయలసీమ యువతను రెచ్చగొట్టవద్దని వారు తెలిపారు. రాయలసీమలో పుట్టిన చంద్రబాబు నాయుడు రాయలసీమను పట్టించుకోవాలని, రాయలసీమ రుణం తీర్చుకోలేసు అన్న పవన్‌కళ్యాణ్ కూడ ఈ విషయంలో స్పందించాలని వారు ఓ ప్రకటనలో కోరారు.

అమావాస్య సందర్భంగా అన్నదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అమావాస్య సందర్భంగా పట్టణంలోని యాచకులకు, వృద్ధులకు, అనాధలకు శ్రీ వల్లభ అక్షయ సేవాసమితి వ్యవస్థాపకుడు దాతల సహకారంతో సోమవారం నాడు అన్నదానం నిర్వహించారు. ప్రతి నెల అమావాస్య రోజున నిరాశ్రయులకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అన్నం పర బ్రహ్మ స్వరూపం అని, పేదలకు యాచకులకు కడుపునిండా భోజనం పెట్టినప్పుడే తనకు సంతృప్తి ఇస్తుందని అన్నారు. దాతలు సహాయం చేయదలచిన వారు 86881 88191, 90306 56667 అనే నంబర్లకు సంప్రదించాలని ఆయన తెలిపారు.

నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి - సీపీఐ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట నిత్యావసర వస్తువులు ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టపరచాలని పెట్రోల్, డీజల్ వంటగ్యాస్ ధరలు అదుపులో ఉంచాలని కోరారు. సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. అన్ని విధాలుగా ధరలు పెరగడం ద్వారా సామాన్య ప్రజల పరిస్థితి దుర్భరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి శరత్‌తో పాటు ఎం.నారాయణ, మస్తాన్, ప్రతాప్, ఇమాంసాహెబ్, శివప్రసాద్‌రెడ్డి, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారు డిప్యూటీ తాహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.

రక్తంతో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటం

విశాలాంధ్ర-రామాపురం: మండల పరిధిలోని డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో అర్ట్ మాస్టర్ గా పనిచేస్తున్న డి. ఆనంద్ రాజు తన రక్తముతో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా ఆయన చిత్రపటాన్ని చిత్రీకరించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వి. వి. వరప్రసాద్. సిబ్బంది కలిసి అర్ట్ మాస్టర్ డి. ఆనంద్ రాజును అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు. విద్యార్థులు. పాల్గొన్నారు.

విజయవాడ వరద బాధితులకు ఆర్థికసాయం అందజేత

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గం వేముల మండలం చాగాలేరు గ్రామానికి చెందిన టిడిపి సెల్ టీడీపీ నాయకుడు చంటి విజయవాడ వరద బాధితుల సహాయార్థం రూ.25 వేల నగదును ప్రకటించారు. ఆ మేరకు చెక్కును పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవికి బుధవారం అందజేశారు. కార్యక్రమంలో వేముల మండల పరిశీలకుడు మారెడ్డి జోగిరెడ్డి, టీడీపీ సీనియర్ నేత అక్కులుగారి విజయ్‌కుమార్‌రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బడిపంతులుగా జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్

విశాలాంధ్ర- సిద్ధవటం : సిద్ధవటం మండలం మూలపల్లె గ్రామంలో బుధవారం కడప జిల్లా కలెక్టర్ లోతోటి శివ శంకర్ మండల ప్రజా పరిషత్ సర్కారీ బడిని ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థినీ విద్యార్థులతో కాసేపు బడిపంతులుగా జిల్లా కలెక్టర్ శివశంకర్ విద్యార్థిని, విద్యార్థులకు విద్యాబోధన పై ప్రశ్నలు అడిగారు. సర్కారీ బడిలో విద్యార్థుల సంఖ్య క్రమనీయంగా తగ్గడంతో హెడ్మాస్టర్ శ్రీధర్ ను అడిగి వివరాలు సేకరించారు. మండల పరిధిలోని బెటాలియన్ సర్కారీ బడికి గ్రామంలో నుండి అక్కడికి వెళ్తున్నారని జిల్లా కలెక్టర్ దృష్టికి ఆయన తీసుకెళ్లారు. విద్యార్థుల సంఖ్య పెంచడానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు అందిస్తున్న మెనూ సక్రమంగా అందించాలని విద్యార్థిని విద్యార్థులకు విద్యాబోధన సక్రమంగా అందించాలని విధి నిర్వహణలో భాగంగా కచ్చితంగా ఉండాలని తెలియజేశారు. గ్రామ ప్రజలు అందరూ కూడా స్కూల్ అభివృద్ధికి సహకరించాలని పిల్లల తల్లిదండ్రుల కమిటీ సమావేశం ఏర్పరిచి అభిప్రాయాలు సేకరించి విద్యార్థుల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన జిల్లాకలెక్టర్

సిద్ధవటం మండలం మూలపల్లె గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో కడప జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. మూలపల్లె గ్రామానికి చెందిన వృద్ధురాలు మునెమ్మ పెన్షన్ మంజూరు చేయమని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్య పరిష్కారం అయ్యే విధంగా నూతనంగా కొత్త పెన్షన్ అర్జీలు తీసుకునేటప్పుడు సమస్య పరిష్కారం చేస్తామని కలెక్టర్ తెలియజేశారు గ్రామంలో నాలుగు సమస్యలపై ప్రజలు నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు పాల్గొన్నారు.

పిల్లలందరూ అంగన్వాడీలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-రాయచోటి :అంగన్వాడి కేంద్రాలలో పిల్లలందరికీ మంచి విద్యాబుద్ధులు నేర్పాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. బుధవారం మధ్యాహ్నం రాయచోటి కలెక్టరేట్ లోని ప్రజా సమస్యల పరిష్కార మీటింగ్ హాల్ నందు ఐసిడిఎస్ పిడి, సిడిపిఓలు, సూపర్వైజర్లతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సూపర్వైజర్లు పిల్లల కోసం ప్రత్యేక చొరవ తీసుకొని అంగన్వాడీలను సందర్శించి పిల్లలందరూ అంగన్వాడీలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిల్లలకు మంచి భోజనాన్ని అందించాలన్నారు. హాజరు శాతం పొరపాట్లు ఉన్నాయని పక్కాగా నమోదు చేసి సరైన హాజరును తెలపాలన్నారు. ప్రతిరోజూ అంగన్వాడీ కార్యకర్తలు ప్రీ స్కూలు పిల్లలు అటెండెన్స్ ఫోటో, మధ్యాహ్నం మిడ్-డే-మీల్ తింటున్నప్పుడు ఒక ఫోటో, సాయంత్రం ఇంటికి పంపే ముందు ఒక ఫోటో ప్రతి అంగన్వాడి కార్యకర్త నోట్ క్యాం యాప్‌లో ఫోటో సూపర్వైజరుకు పంపాలని, పిల్లలు ప్రీస్కూలుకు హాజరు అవుతారో వారికి మాత్రమే ఆన్ లైన్ (బాలసంజీవని పోషణ ట్రాకర్ యాప్)లో హాజరు నమోదు చేయాలని తెలియచేసారు. సిడిపిఓ, సూపర్వైజర్లు ప్రతిరోజు ప్రీ స్కూలు హాజరును రిజిస్టర్‌కు ఆన్లైన్‌కు సరిపోయినదా అని పరిశీలించి తప్పులు చేసిన వారిని సరిదిద్దుకోమని అంగన్వాడీ కార్యకర్తలకు తెలియజేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ పిడి శశికళ, సిడిపిఓలు, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని భారీ ర్యాలీ

విశాలాంధ్ర-రైల్వేకోడూరు : పేద బడుగు బలహీన వర్గాలకు అందుబాటులో లేకుండా ఆకాశాన్ని తాకిన నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలంటూ సిపిఐ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బుధవారం సిపిఐ మండల కార్యదర్శి డి రాజశేఖర్ అద్వర్యంలో పెద్ద ఎత్తున ఎర్రసైన్యం ర్యాలీ చేపట్టారు. ర్యాలీలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అ ప్రాంగణం అంతా దద్దరిల్లిపోయింది. తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య,మండల కార్యదర్శి డి రాజశేఖర్ మాట్లాడుతూ వ్యాపారులు నిత్యావసర వస్తువులను అన్నింటినీ రహస్యంగా బ్లాక్ మార్కెట్ కు తరలించి కృత్రిమ కొరత సృష్టించి పేద ప్రజలను నిలువు దోపిడి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ౦విన్యూ ఎన్ఫోర్స్మెంట్ డిటి ఇన్చార్జి తహశీల్దారు రెడ్డి ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ మల్లిఖార్జున రెడ్డి కి వినతిపత్రం అందజేసి ధర్నా కార్యక్రమాన్ని విరమించారు. సిపిఐ మండల సహయ కార్యదర్శి ఎం వినయ్,మండల కార్యవర్గ సభ్యులు ఎస్ నరసయ్య, షేక్ సోనీ, ఈశ్వరమ్మ, గీతాంజలి,రామానుజమ్మ, లక్ష్మి,చిట్టి తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా నబీషా ఖాద్రి స్వామి గందోత్సవం

విశాలాంధ్ర - జమ్మలమడుగు : పట్టణంలోని పెన్నానది ఒడ్డున కొలువై గత 237 సంవత్సరాల నుంచి భక్తితో కొలిచిన భక్తులకు కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం గా విరాజిల్లుతున్న హజరత్ సయ్యద్ షా నబీషా ఖాద్రి (ర. అ) స్వామి వారి గందోత్సవం భక్తులు కన్నుల పండుగగా నిర్వహించారు. బుధవారం ముస్లింల కడ బుధవారం సందర్భంగా జమ్మలమడుగు పట్టణంలోని జామియా మసీదు పీఠాధిపతులు సయ్యద్ షా సాదిక్ పాషా ఖాద్రి, సయ్యద్ షా నూరుల్లా పాషా ఖాద్రి, సయ్యద్ షా ఖాద్రి, సయ్యద్ షా అహ్మద్ పాషా ఖాద్రిల ఆధ్వర్యంలో జామియమసీదు కమిటీ సభ్యులు, వందలాది మంది ముస్లిం సోదర సోదరీమణులు పెన్నానది ఒడ్డున వెలసి ఉన్న నబీష ఖాద్రి స్వామివారికి పవిత్ర గందోత్సవాన్ని జామియా మసీదు నుంచి ఫకీర్ల మేళ తాళాలు, స్వామివారి కీర్తన లతో తీసుకువెళ్లి స్వామి వారి దర్గా వద్ద గొప్పగా ఫకీర్ల మేల నిర్వహించి ప్రత్యేక ఫాతిహా నిర్వహించారు. అనంతరం గురువులు స్వామి వారిపై ప్రత్యేక సలాం పట్టించి కార్యక్రమానికి హాజరైన భక్తాదులు అందరికీ ప్రసాదం (మటన్ బిర్యానీ) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గురువులు సయ్యద్ జుబేర్ పాషా ఖాద్రి, మోసిన్ పాషా ఖాద్రీ, ఆసిఫ్ పాషా ఖాద్రి, యాసీన్ పాషా ఖాద్రి, కాజీం భాషా ఖాద్రి, ఆతిఫ్ పాషా ఖాద్రీ, జాహిద్ పాషా ఖాద్రీ, వారి కుటుంబీకులు ముస్లిం సోదరసోదరీమణులు, చిన్నారులు వందలాది సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

కిడ్నాప్ కేసులో నలుగురు ముద్దాయిలు అరెస్ట్

– రాయచోటి రూరల్ సీఐ వరప్రసాద్ వెల్లడి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పట్టణం కొత్తపేట రామాపురం చెందిన కరాటే రామచంద్ర రైస్ పుల్లింగ్ మిషన్ ద్వారా అధిక మొత్తంలో డబ్బులు సంపాదించిన ఉద్దేశంతో రామచంద్ర కుటుంబ సభ్యులను బెంగళూరుకు చెందిన నవీన్ మనుషులు కిడ్నాప్ చేసిన కేసులో 9 మంది పై కేసు నమోదు చేసినట్లు రాయచోటి రూరల్ సిఐ వరప్రసాద్ తెలిపారు. వీరిలో తిరుపతికి చెందిన అరుణ్ కుమార్ ఎర్రగుంట్ల కు చెందిన వరప్రసాద్, శివ శంకర్, ఖాదర్బాషా నలుగురిని సంబేపల్లి ఎస్సై భక్తవత్సలం పోలీసులు శివశంకర్ నాగేంద్ర తో కలిసి బుధవారం రాజధాని కళ్యాణ మండపం వద్ద అరెస్ట్ చేసినట్లు తెలిపారు. సీఐ వివరాల మేరకు రాయచోటి కొత్తపేటకు చెందిన రామచంద్ర బెంగళూరుకు చెందిన నవీన్ కు రైస్ ఫిల్లింగ్ మిషన్ 15 లక్షలకు బేరం చేసుకొని డబ్బులు తీసుకొని మిషన్ ఇవ్వకపోగా రామచంద్ర రైస్ ఫిల్లింగ్ మిషన్ తో అధిక డబ్బులు సంపాదించుకున్నాడు అన్న ఉద్దేశంతో కిడ్నాప్ చేసినట్లు తెలిపారు. డబ్బుల వాపసు విషయంలో హిందూపురంలో రామచంద్ర అతని కుమారుడు ముని కుమార్ అల్లుడు మునిశేఖర్ని కిడ్నాప్ చేసి బెంగుళూరుకు తరలించినట్లు తెలిపారు. డబ్బులు ఇవ్వాలని హింసించగా రాయిచోటిలో ఇస్తానని రామచంద్ర చెప్పడంతో ఆగస్టు 31వ తేదీ కారులో రాయచోటికి వస్తుండగా మోట కట్ల వద్ద రామచంద్ర ను డబ్బుల విషయమై కట్టెలతో వైరుతో కొట్టి పిస్టల్ తో బెదిరించారని తెలిపారు. ఈ సమయంలో రామచంద్ర పారిపోయి హాస్పిటల్లో చేరడంతో హాస్పిటల్ ఇంటిమేషన్ ప్రకారం సెప్టెంబర్ ఒకటో తేదీ 9 మంది ముద్దాయిలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు ..రామచంద్ర పారిపోయిన రోజున బెంగళూరులో కొడుకు అల్లుడిని కూడా కిడ్నాపర్లు వదిలేసినట్లు తెలిపారు. రైస్ పుల్లింగ్ మిషన్ లాంటి అద్భుత కల్పనలకు ప్రలోభాలకు గుర్రై ఇలాంటి కిడ్నాప్ కేసుల్లో చిక్కుకొని భవిష్యత్తును నాశనం చేసుకో వద్దని సీఐ తెలిపారు. కిడ్నాపర్లను అరెస్టు చేసిన ఎస్ఐ భక్తవత్సలం పోలీస్ సిబ్బందిని అభినందించారు.

అసాంఘిక కార్యక్రమాలకు నిలయాలుగా సంపద తయారీ కేంద్రాలు.!

విశాలాంధ్ర - ఖాజీపేట : గ్రామీణ ప్రాం తాల్లో పారిశుద్ధ్యంతో పాటు పంచాయతీలకు ఆదాయం సమకూర్చాలనే బృహత్తర లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో నిర్మించిన సంపద తయారీ కేంద్రాలు గత ప్రభుత్వ కాలంలో నిర్లక్ష్యానికి గురవడంతోపాటు పాలకుల చేతగాని తనానికి నిలువెత్తు సాక్ష్యాలుగా మారాయి. నిర్వహణ లోపంతో అసాం ఘిక కార్యకలాపాలకు నిలయాలుగా మారుతున్నాయి. సంపద తయారీ కేంద్ర భవనాలు కాస్తా అవసాన దశకు చేరుకునే పరిస్థితులు దాపురిం చాయి. ఖాజీపేట మండలంలో 17 సచివాలయాల పరిధిలో ఏర్పాటు చేసిన సంపద తయారీ కేంద్రాలన్నీ గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయి. ఇప్పటికైనా ఈ సంపద తయారీ కేంద్రాలపై అధికారులు దృష్టి సారిస్తే.. సంపద సృష్టి కేంద్రాలుగావిలసిల్లనున్నాయి.

సంపద తయారీ కేంద్రాల్లో పంచాయతీల పరిధిలోని సంపద తయారీ కేంద్రాలపై అధికారులు, పంచాయతీ సిబ్బంది ఏమాత్రం శ్రద్ధ కనబరచకపోవడంతో భవనాలు నిరుపయోగంగా మారాయి. వాస్తవానికి గ్రామాల్లో సేకరించిన తడి, పొడి చెత్తను రిక్షాల ద్వారా సంపద తయారీ కేంద్రాలకు తరలించాలి. సేకరించిన తడి చెత్తను అక్కడి ప్రత్యేక తొట్లలో నింపి అందులో వానపాములను వదిలి వర్మి కంపోస్టుగా మార్చి తిరిగి దానిని రైతులకు విక్రయించాలి. ఇందుకోసం ప్రతి సంపద తయారీ కేంద్రంలో కొంత మంది సిబ్బందిని నియమించారు కూడా. అయితే నిర్వహణ ఖర్చులతో పాటు జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు సంపద తయారీ ప్రక్రియకు పూర్తిగా మంగళం పాడేశారు.

పర్యవేక్షణ కరవు : సంపద తయారీ కేంద్రాలపై అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో అవి నిరుపయోగంగా మారాయి. చాలా వరకు సంపద తయారీ కేంద్రాలు స్థానికులకు వసతి భవనాలుగా ఉపయోగపడుతున్నాయి. రావులపల్లె చెరువు కట్ట సమీపంలో నిర్మించిన సంపద తయారీ భవనాలు మాత్రం మందుబాబులకు, అసాంఘిక చర్యలకు నిలయాలుగా మారాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు సంపద తయారీ కేంద్రాల పై దృష్టి సారించి వాటిని వినియోగంలోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు.